# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 202 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | గురువారం 11 సెప్టెంబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 202 11-09-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-





నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని గురువారం సాయంత్రానికి

క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యత ప్రభుత్వానిది

2లో..

## నాది, పవన్‌ది ఒక్కటే ఆలోచన..

# రాష్ట్ర పునర్నిర్మాణమే.. లక్ష్యం



- మనం పాలకులు కాదు, ప్రజలకు సేవకులం
- సీఎం అంటే చీఫ్ మినిస్టర్ కాదు, కామన్ మ్యాన్
- అహంకారం, అవినీతి, అలసత్వం దరికి రానివ్వొద్దు
- రాష్ట్రానికి ప్రధాని మోదీ అన్ని విధాలా అండగా ఉన్నారు
- సంక్షేమం, అభివృద్ధి రెండూ సూపర్ హిట్ చేస్తాం
- అనంతపురంలో 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' మహా సభ








**అనంతపురం, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

"మనం పాలకులం కాదు, ప్రజలకు సేవకులం. ముఖ్యమంత్రి అంటే చీఫ్ మినిస్టర్ కాదు, కామన్ మ్యాన్" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులకు, కార్యకర్తలకు స్పష్టమైన సందేశం

- తరువాయి 2లో..





## అనంతపురం జనసంద్రం..

'సూపర్ సిక్స్' సభకు పోటెత్తిన జనం

అనంతపురంలో ఎన్డీఏ 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' సభ

భారీగా తరలివచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు

**అనంతపురం, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏపీలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' పేరిట అనంతపురంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తోంది. ఈ సభకు తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో సభా ప్రాంగణం జనసంద్రంగా మారింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తయిన సందర్భంగా పాలన విజయాలను, సూపర్ సిక్స్ పథకాల అమలును ప్రజలకు వివరించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 2 గంటలకు

- తరువాయి 2లో..



## రాయలసీమ అభివృద్ధే లక్ష్యం



**అనంతపురం, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ప్రజలు కోరుకున్న పాలనే కూటమి ప్రభుత్వం అందిస్తోందని స్పష్టం చేశారు. అనంతపూర్‌లో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వాగ్దానాలను నెరవేర్చడంలో వెనుకడుగు వేయమని చెప్పారు. రాయలసీమను అభివృద్ధి చేసి రత్నాల సీమగా మార్చడమే తమ సంకల్పమని తెలిపారు. ప్రతి కుటుంబానికి

- తరువాయి 2లో..

## డిప్యూటీ సీఎం ఫొటోలపై అభ్యంతరం తెలుపుతూ పిల్.. మొట్టికాయలు వేసిన కోర్టు




**అమరావతి, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్.. అదేనండి ప్రజా ప్రయోజన వ్యాజ్యం.. దాన్నే సింపుల్‌గా పిల్ అని అంటున్నాం. ప్రజలందరినీ ప్రభావితం చేసే సామాజిక సమస్యల కోసం కోర్టులో పిటిషన్ వేయడానికి ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని వాడతారు. ఈ పిల్‌ను ఏ వ్యక్తి అయినా, లేదా ప్రజా సంఘమైనా కోర్టులో దాఖలు చేయవచ్చు. ప్రభుత్వ విధానాల్లో లోపాలు, ప్రజా ఆరోగ్యం, భద్రత, మానవ హక్కుల ఉల్లంఘన, పర్యావరణ కాలుష్యం తదితర


- తరువాయి 2లో..

## నేపాల్‌లో ఏపీ వాసులను సేఫ్‌గా తెస్తాం : మంత్రి లోకేష్

**అమరావతి, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



నేపాల్‌లో ఉద్రిక్తతలు నెలకొన్న వేళ %ా% ఆ దేశంలో చిక్కుబడిపోయిన ఎపి వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడానికి మంత్రి లోకేష్ చర్యలు చేపట్టారు. బుధవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్‌లో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజల సమాచారాన్ని అధికారులు మంత్రికి వివరించారు.



**విశాఖకు ప్రత్యేక విమానం ..**

ప్రాథమిక సమాచారం ప్రకారం 4 ప్రాంతాల్లో సుమారు 215 మంది తెలుగువారు చిక్కుకున్నట్లు అధికారులు

- తరువాయి 2లో..

## దసరా రోజున ఆటోడ్రైవర్లకు రూ.15 వేలు : సీఎం చంద్రబాబు



**అనంతపురం:సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అనంతపురంలో జరిగిన 'సూపర్ సిక్స్–సూపర్ హిట్' సభ వేదికగా సీఎం చంద్రబాబు ఆటో డ్రైవర్లకు గుడ్ న్యూస్ చెప్పారు. దసరా రోజున ఆటోడ్రైవర్లకు వాహనమిత్ర కింద రూ.15వేలు ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. అటు ఉచిత బస్సు స్కీమ్ సూపర్ హిట్ అయిందని, లి ఇప్పటికే 5 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగాయని తెలిపారు. 'అన్నదాత సుఖీభవ' కింద తొలి విడతలో 47 లక్షల మంది రైతులకు నిధులు జమ చేశామని సీఎం వివరించారు.

## గత ఐదేళ్లలో ఇలా ఉండేదా? : వైఎస్.జగన్

**గుంటూరు :సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

' గత ఐదేళ్లలో ఇలా ఉండేదా ? మా పాలనలో రైతులు రోడ్డెక్కడం చూశారా ? " అని వైసిపి అధినేత వైఎస్.జగన్ ప్రశ్నించారు. బుధవారం మీడియాతో జగన్ మాట్లాడుతూ... తమ హయాంలో రైతులకు ఇబ్బంది అనేదే లేదు అని చెప్పారు. ఇలాంటి పరిస్థితికి.. చంద్రబాబు సిగ్గుతో తలదించుకోవాలి అని విమర్శించారు. రెండు నెలలుగా రైతులు ఎరువులు దొరక్క అగచాట్లు పడుతున్నారని, పగలు రాత్రి తేడా లేకుండా క్యూలైన్లలో నిలబడ్డారని అన్నారు. సిఎం సొంత జిల్లా..



- తరువాయి 2లో..

## నేపాల్‌లో తీవ్ర ఉద్రిక్తత..

### చేతులెత్తేసిన ప్రభుత్వం.. శాంతిభద్రతలు సైన్యం చేతికి..

- నేపాల్‌లో శాంతిభద్రతలను తమ చేతుల్లోకి తీసుకున్న సైన్యం
- దేశవ్యాప్తంగా గురువారం ఉదయం వరకు కర్ఫ్యూ విధింపు
- 'జెన్-జీ' నిరసనలతో హింసాత్మక ఘటనలు, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం
- సింఘ్ దర్బార్, సుప్రీంకోర్టు భవనాలకు నిప్పు పెట్టిన ఆందోళనకారులు
- చర్చలకు రావాలని నిరసనకారులకు సైన్యం పిలుపు



పొరుగు దేశం నేపాల్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. 'జెన్–జీ' యువత చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారడంతో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయి. ఈ నేపథ్యంలో దేశాన్ని తిరిగి సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు నేపాల్ సైన్యం రంగంలోకి దిగింది. శాంతిభద్రతల బాధ్యతలను పూర్తిగా తమ చేతుల్లోకి తీసుకున్న సైన్యం, బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం 6 గంటల వరకు

- తరువాయి 2లో..

## ఏపీలో పీపీపీ విధానంలో 10 కొత్త మెడికల్ కాలేజీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**అమరావతి సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను విస్తరించేందుకు కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా పదకొండు కొత్త వైద్య కళాశాలలు నిర్మించేందుకు, నిర్వహించేందుకు పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్య (PPP) మోడల్‌ను అనుసరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇది వైద్య విద్యలో ప్రైవేట్ రంగం భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రయత్నం.

**ప్రభుత్వం నుంచి అధికారిక ఉత్తర్వులు**

ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. తొలిదశలో నాలుగు ప్రాంతాల్లో ၁ ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల ၁ కొత్త వైద్య కళాశాలల నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ ప్రారంభించనున్నారు.

**రెండవ దశలో మరిన్ని కాలేజీలు**

మిగిలిన ఆరు కళాశాలలు పెనుకొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం విషయంలో త్వరలోనే నిర్మాణ చర్యలు ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి సంబంధించి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**పీపీపీ విధానం వల్ల ప్రయోజనాలు**

పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా ప్రాజెక్టుల అమలు వేగవంతమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. నిధుల సమీకరణలో వేగం, నిర్మాణాల పూర్తి సమయంపై ప్రభావం లేకుండా ప్రాజెక్టులు ముందుకెళ్లే అవకాశముందని పేర్కొంది.

**కేపీఎంజీ అధ్యయనం ఆధారంగా నిర్ణయం**

ఈ నాలుగు కాలేజీల అభివృద్ధికి సంబంధించి

- తరువాయి 2లో..

తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## మరో బంగ్లాదేశ్‌గా నేపాల్

నేపాల్ మరో బంగ్లాదేశ్‌గా మారుతుందా? సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వ నిషేధాన్ని వ్యతిరేకిస్తూ యువత చేపట్టిన ఉద్యమం హింసాత్మకంగా మారడంతో ప్రభుత్వం దిగివచ్చి నిషేధాన్ని ఎత్తివేసినా పరిస్థితులు అదుపులోకి రాలేదు. ఈ నిరసనలు కేవలం సోషల్ మీడియాపై జెన్ జెడ్ యువత చేస్తున్న ఆందోళన మాత్రమే కాదని ప్రభుత్వవర్గాల్లోని అవినీతికి ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత కూడా కారణమని చెబుతున్నారు. తాజాగా మంగళవారం ఉదయం కూడా నేపాల్ రాజధాని ఖాట్మండులో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. ఖాట్మండులో అధ్యక్షుడు, ప్రధాన మంత్రి, ఇతర మంత్రులు, నాయకుల నివాసాలకు నిప్పుపెట్టారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు ప్రశాంతంగా ఉండాలని ప్రధాని కెపి శర్మ ఓలీ విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు.

నేతలంతా రాజీనామాలు చేయాల్సిందేనని ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు అరడజను మంది మంత్రులు రాజీనామా చేశారు. ప్రధాని కెపి శర్మ ఓలీకి రాజకీయంగా వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. నిరసనలు హింసాత్మకంగా మారడంతో నైతిక బాధ్యత వహిస్తూ హోం మంత్రి రమేశ్ లేఖక్ సోమవారం తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. వ్యవసాయ మంత్రి రామ్‌నాథ్, నీటిసరఫరా మంత్రి ప్రదీప్ యాదవ్ కూడా రాజీనామా ప్రకటించారు. అయితే ఈ వరుస రాజీనామాలను యువత పట్టించుకోలేదు. కర్ఫ్యూ ఆంక్షలున్నా సరే ముందుకుసాగి రాజీనామా చేసిన వాళ్లతోపాటు ఇతర నేతల ఇళ్లకు నిప్పంటిస్తున్నారు. అధికారిక నివాసాలనుంచి మంత్రులను హెలికాప్టర్ ద్వారా మరో ప్రాంతానికి తరలిస్తున్నారు. ఈ క్లిష్ట పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రధాని నివాసంనుంచి సురక్షితంగా వెళ్లిపోయేందుకు మిలిటరీ సహాయం కావాలని ప్రధాని ఓలి అడిగినట్టు, అయితే ప్రధాని పదవికి రాజీనామా చేయాలని ఓలీకి ఆర్మీ చీఫ్ సూచించినట్టు తెలుస్తోంది. ఓలీ రాజీనామా చేస్తే మిలిటరీ రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతుందని ఆర్మీ వర్గాలు వెల్లడించాయి.

ఈ నేపథ్యం లోనే తనను సురక్షితంగా దేశం దాటించాలనే షరతు మీద ఆయన సైన్యం చెప్పిన ప్రకారం రాజీనామా చేసినట్టు అక్కడి మీడియా కథనాలు వస్తున్నాయి. నేపాల్‌లో 26సామాజిక మాధ్యమాలపై నిషేధం విధించడాన్ని వ్యతిరేకిస్తూ యువత నేపాల్ జెన్ జెడ్ ఉద్యమాన్ని చేపట్టడం ప్రభుత్వాన్ని కుదిపేసింది. ఇంత తీవ్రంగా ఉద్యమం సాగడానికి 36 ఏళ్ల సుదన్ గురుంగ్ నాయకత్వమే ప్రధాన కారణం. 2015లో నేపాల్‌లో భారీ భూకంపం వచ్చిన తరువాత 'హమి నేపాల్' అనే సంస్థను సుదన్ గురంగ్ స్థాపించాడు. అప్పటి విపత్తులో సుదన్ తన బిడ్డను కూడా కోల్పోయారు. ఈ సంఘటనతో ఆయన తన జీవితాన్ని ఎన్‌జిఒ వైపు మలుచుకున్నారు. భూకంపం తరువాత సహాయ, పౌరసేవా కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. గతంలో బిపి కొయిరాల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పారదర్శకత కోరుతూ ఘోప క్యాంప్ పేరిట సుదన్ ఆందోళనలు సాగించారు.

ఇప్పుడు సామాజిక మాధ్యమాల నిషేధంతో ప్రారంభమైన ఉద్యమాన్ని సరైన దిశలో నడిపించే నాయకత్వం ఆయనదే. 19972012 మధ్య పుట్టిన యువత (జనరేషన్ జెడ్) మొబైల్ ఫోన్ల వినియోగంలో ఎలాంటి ఆంక్షలు కానీ, అడ్డంకులు కానీ ఎదుర్కోలేదు. చదువుల దగ్గరి నుంచి సంపాదనకైనా, సంభాషించుకోవడానికైనా సోషల్ మీడియాపైనే ఆధారపడడం పరిపాటి అయింది. నిజ జీవితంతో మమేకమైన సోషల్ మీడియాపై నిషేధం విధించేసరికి యువత ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. టిక్‌టాక్, వైబర్ మినహా అన్ని ప్రధాన సోషల్ మీడియా సైట్లనూ నిషేధించడంతో తట్టుకోలేకపోయారు. ఈ నెల 4న ప్రభుత్వం నిషేధం విధించడంతో దానికి వ్యతిరేకంగా టిక్‌టాక్‌లో చర్చ మొదలైంది. ఈ చర్చ కెపి శర్మ ఓలీ ప్రభుత్వ అవినీతివైపు మళ్లింది. ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని, బంధుప్రీతి ఎక్కువైందని, నేతల కొడుకులు, కూతుళ్లు రాజ్యమేలుతున్నారంటూ ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. ఈ పరిణామాల ఫలితంగా యువత ఆందోళన బాటపట్టారు. నిషేధించాల్సింది అవినీతిని కానీ, సోషల్ మీడియాను కాదని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసనలు సాగించారు.

అవినీతిపై కదం తొక్కి యువత మంత్రులు, అధికార పార్టీకి చెందిన నేతలే లక్ష్యంగా దాడులకు పాల్పడుతున్నారు. తాజాగా ఆ దేశ ఆర్థిక మంత్రి, డిప్యూటీ ప్రధాని బిష్ణుప్రసాద్ పౌడేల్ పై ఆందోళనకారులు దాడికి పాల్పడ్డారు. కాలితో తన్ని వీధుల్లో పరిగెత్తించి మరీ తరిమితరిమి కొట్టారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. నిరసనల నేపథ్యంలో ఖాట్మండు లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం సైతం మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రభావం భారత్ నుంచి నేపాల్‌కు వెళ్లాల్సిన పలు విమానాలపై పడింది. ఢిల్లీ ఖాట్మండు మార్గంలో (%చీవజూఖశ్రీ ఎతీఱంఱం తీమ్ఖంశీఅ%) నడుస్తున్న మూడు విమానాలను ఎయిర్ ఇండియా రద్దు చేసింది. ఢిల్లీ, ముంబై నుంచి వెళ్లిన విమానాలు ఖాట్మండులో ల్యాండింగ్ కాలేక తిరిగి లక్నోకు మళ్లించారు. నిరసన కారులు నిప్పు పెట్టడంతో దక్షిణ భాగం నుంచి వచ్చే విమానాలు ల్యాండ్ కాలేకపోయాయని నేపాల్ పౌర విమానయాన అధారిటీ అధికారి జ్ఞానేంద్ర భూల్ చెప్పారు. మరోవైపు భారత రాయబార కార్యాలయం పౌరుల కోసం అత్యవసర హెల్ప్‌లైన్‌లను జారీ చేసింది. అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండాలని, పరిస్థితిని గమనిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

# నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని గురువారం సాయంత్రానికి క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యత ప్రభుత్వానిది

**సీఎం ఆదేశాల మేరకు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాం**

**నేపాల్ లోని 12 ప్రాంతాల్లో చిక్కుకున్న 217 మంది తెలుగువారు**

**రేపు మధ్యాహ్నం ఖాట్మండూ నుంచి ప్రత్యేక విమానం ద్వారా ఆంధ్రుల తరలింపు**

**సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్ వెల్లడి**



అమరావతి సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని రేపు సాయంత్రానికి క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని విద్య, ఐటీ, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ మేరకు సచివాలయం నాలుగో బ్లాక్ లోని పబ్లిసిటీ సెల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఉదయం నుంచి గౌరవ సీఎం ఆదేశాల మేరకు నేపాల్ లో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాం. అక్కడ తెలుగువారు ఎలా ఉన్నారు, వాళ్ల పరిస్థితి ఏంటి అని, తిరిగి వారిని ఆంధ్ర రాష్ట్రానికి తీసుకురావాలని చంద్రబాబు గారు మాకు చెప్పారు. ఉదయం నుంచి నేను ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాం. గౌరవ హోం మంత్రి అనిత, మంత్రి దుర్గేష్ అనంతపురం సభ నుంచి నేరుగా అమరావతికి వచ్చారు. మేం ముగ్గురం పరిస్థితిని మానిటరింగ్ చేశాం. ఏపీ భవన్ లో ఎమర్జెన్సీ సెల్ ఏర్పాటుచేసి ఒక సింగిల్ నెంబర్ ద్వారా తెలుగువారిని సంప్రదించాం. ఎవరైతే ఆ నంబర్ కు ఫోన్ చేశారో.. ఒక ట్రాకర్ మెయింటైన్ చేసి ప్రతి రెండు గంటలకు ఒకసారి పరిస్థితిని సమీక్షించాం. వారికి అందుతున్న ఆహారం, నీరు, విద్యుత్ సదుపాయాలపై రియల్ టైంలో ఆరా తీశాం.

**నేపాల్ లోని 12 ప్రాంతాల్లో చిక్కుకున్న 217 మంది తెలుగువారు**

ఢిల్లీలో ఉన్న కంట్రోల్ సెంటర్ ద్వారా టీడీపీ ఎంపీ సానా సతీష్, ఏపీ భవన్ అధికారి అర్జే శ్రీకాంత్ రియల్ టైంలో మానిటరింగ్ చేశారు. ఇప్పటికే మా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం 217 మంది ఆంధ్రులు 12 ప్రాంతాల్లో చిక్కుకుని ఉన్నారు. వీరంతా హోటళ్లలో కాని, వేరే పట్టణాల్లో కానీ ఉన్నారు. ఇందులో సుమారు 173 మంది ఖాట్మండూలో, 22 మంది హిటోడాలో, 10 మంది పోక్రాలో, 12 మంది సిమికోట్ లో ఉన్నారు. ఇది మేము టైం టూ టైమ్ మానిటరింగ్ చేస్తున్నాం. ఇందులో సుమారుగా 118 మంది మహిళలు, 98 మంది మగవారు ఉన్నారు. అటు ఏపీ భవన్, ఇటు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా టైం టూ టైమ్ ఇటు ఎంబీసీతో, ఇతర అధికారులతో నిరంతరం సంప్రదింపులు చేశాం.

**రేపు మధ్యాహ్నం ఖాట్మండూ నుంచి ప్రత్యేక విమానం ద్వారా తరలింపు**

ప్రధానంగా రేపు ఖాట్మండూ నుంచి ఆంధ్రులను తీసుకువచ్చేందుకు రేపు మధ్యాహ్నం ఏపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఒక ప్రత్యేక విమానం ఖాట్మండూలో దిగి, అక్కడి నుంచి ఆంధ్రులు అందరినీ మొదటి హాల్ట్ విశాఖ, రెండో హాల్ట్ కడపకు తీసుకువస్తాం. ఖాట్మండూతో పాటు సిమికోట్ లో ఉన్న 12 మందిని ఉత్తర ప్రదేశ్ సరిహద్దులో ఉన్న నేపాల్ గంజ్ ఎయిర్ పోర్ట్ కు రేపు ఉదయం తరలిస్తాం. అక్కడి నుంచి రోడ్డుమార్గం ద్వారా వారు లక్నోకు వెళ్లి, అక్కడి నుంచి కమర్షియల్ ఫ్లైట్ ద్వారా తిరిగి వస్తారు. పోక్రాలో ఉన్న 10 మందిని రేపు ఉదయం ప్రత్యేక విమానం ద్వారా ఖాట్మండూకి తీసుకువచ్చి, అక్కడి నుంచి ఏపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన విమానం ద్వారా తిరిగి రాష్ట్రానికి వస్తారు. హిటోడాలో ఉన్న మరో 22 మంది రోడ్డు మార్గం ద్వారా ఈ రోజు రాత్రే బీహార్ సరిహద్దులోని రాక్సాల్ కు చేరుకున్నారు. వారికి కావాల్సిన ఇమ్మిగ్రేషన్ ఏర్పాట్లు కూడా చేశాం. వీరి సంరక్షణను ఏపీ భవన్ చూసుకుంటోంది.

**నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని రేపు సాయంత్రానికి క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యత ప్రభుత్వానిది**

రేపు ఉదయం పది గంటలకు మేం తిరిగి సమావేశం అవుతాం. రేపు మొత్తం మానిటరింగ్ చేసి ప్రతి ఆంధ్రుడు తిరిగి వచ్చేంత వరకు పనిచేస్తాం. కేవలం విశాఖ, కడపకే కాదు.. ప్రభుత్వం అందరినీ వారి వారి నివాసాలకు చేర్చుతాం. విమానాశ్రయంలో కూడా వారికి కావాల్సిన వాహనాలు ఏర్పాటుచేసి నేరుగా వారిని ఇంటివద్దకే చేర్చుతాం. ఈ రోజు ఏపీ ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుని నేపాల్ లో చిక్కుకున్న ఆంధ్రులను తిరిగి తీసుకురావడం జరిగింది. మేం అందరం వాట్సాప్ గ్రూప్ కూడా ఏర్పాటుచేసుకున్నాం. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాం. ప్రతి రెండు గంటలకు ఒకసారి ముఖ్యమంత్రి గారికి పరిస్థితిని వివరించాం. రేపు సాయంత్రం నాటికి అందరినీ క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యత ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది. నేపాల్ లో చిక్కుకున్న వారు మొదట కొంత ఆందోళనతో ఉన్నారు. మేం మాట్లాడిన తర్వాత కుదురుకున్నారు. అక్కడ నెలకొన్న భయానక పరిస్థితులను వారంతా వివరించారు. ఏపీ నుంచి మేం 12 గ్రూప్ లతో నిరంతరం మాట్లాడుతూనే ఉన్నాం. ఏవైనా సమస్యలు ఉంటే మమల్ని సంప్రదించాలని చెప్పాం. ఆందోళన లేకుండా మేం చూసుకున్నాం. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుతో కూడా దాదాపు 12 సార్లు మాట్లాడడం జరిగింది. కేబినెట్ భేటీకి ముందు కూడా సంప్రదించాను. భారతీయులను తీసుకువచ్చే బాధ్యత రామ్మోహన్ నాయుడు తీసుకున్నారు. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిలో ప్రధానంగా విశాఖ నుంచి 42 మంది, విజయనగరం నుంచి 34 మంది, కర్నూలు నుంచి 22 మంది ఉన్నారన్నారు.

**నాది, పవన్ కల్యాణ్ ఆలోచన ఒక్కటే..**

## రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యం: ముఖ్యమంత్రి చంద్రబాబు

ఇచ్చారు. దర్జాలు, ఆర్భాటాలు ప్రదర్శించడం కుదరదని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. అహంకారం, అవినీతి, అలసత్వం వంటివి దరిచేరనివ్వొద్దని గట్టిగా సూచించారు. బుధవారం అనంతపురంలో నిర్వహించిన 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' సభలో ఆయన మాట్లాడుతూ, తన ఆలోచన, మిత్రపక్ష నేత పవన్ కల్యాణ్ ఆలోచన ఒక్కటేనని, రాష్ట్ర పునర్నిర్మాణం, ప్రజలకు న్యాయం చేయడమే తమ ఏకైక ధ్యేయమని స్పష్టం చేశారు. "మాకు ఈ ధ్యాస తప్ప వేరే ధ్యాస లేదు. ప్రజల భవిష్యత్తే మాకు ముఖ్యం" అని ఆయన అన్నారు. ఒక ఎమ్మెల్యే, కార్యకర్త లేదా అధికారి తప్పు చేసినా, ఆ చెడ్డపేరు ప్రభుత్వానికే వస్తుందని, అందుకే ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రానికి మంచి చేయాలనే తమ సంకల్పానికి కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారని చంద్రబాబు తెలిపారు. ఈ సహకారానికి ప్రధానమంత్రి మోదీకి ఆయన వేదికగా ధన్యవాదాలు తెలియజేశారు. మూడు పార్టీల కార్యకర్తలు కాలర్ ఎగరేసుకుని తిరిగేలా పాలన అందిస్తామని, ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. ఐకమత్యంతో కలిసికట్టుగా ఉంటేనే బలం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం కోసం తన శక్తిమేర శ్రమిస్తానని, 'హెల్దీ, వెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్' సాధనే తన లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండూ సూపర్ హిట్ అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. "వైకుంఠపాళి ఆట వద్దు. నిరంతర పాలనతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ 1 స్థానానికి తీసుకెళ్దాం" అని ఆయన పిలుపునిచ్చారు. తాను 47 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యానని చంద్రబాబు అన్నారు. రామరాజ్యం లాంటి పాలన ఇచ్చే బాధ్యత తనది, పవన్ కల్యాణ్‌ది అన్నారు. ప్రజల కోసం పని చేస్తున్నామని, అన్నీ చేస్తామని, సహకారం కావాలని కోరారు. కలిసి పోటీ చేశాం.. కలిసి గెలిచాం.. కలిసి పని చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ప్రజల దీవెనలతో ఈ హిట్ కాంబినేషన్ కొనసాగుతోని అన్నారు.

## అనంతపురం జనసంద్రం..

సభ ప్రారంభం కానుండగా, ఉదయం నుంచే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కార్యకర్తలు వాహనాల్లో తరలివస్తున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మధ్యాహ్నం 1:30 గంటలకు సభా వేదికకు చేరుకుంటారు. ఇప్పటికే పలువురు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు అనంతపురం చేరుకుని సభా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సభకు జనం భారీగా హాజరవుతున్న నేపథ్యంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పటిష్ఠమైన చర్యలు చేపట్టారు. పలుచోట్ల ట్రాఫిక్‌ను మళ్లించి, వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే కార్యకర్తలు, ప్రజల కోసం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున భోజన ఏర్పాట్లు చేశాయి. సభా ప్రాంగణానికి సమీపంలోనే వంటశాలలు ఏర్పాటు చేసి, అందరికీ భోజనం అందిస్తున్నారు. ఈ సభ ద్వారా తమ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో మరింత విశ్వాసం కల్పించాలని కూటమి నేతలు భావిస్తున్నారు.

## రాయలసీమ అభివృద్ధే లక్ష్యం

రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా అందించే పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. యువత, మహిళలు, రైతుల భవిష్యత్తు కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

**గ్రామీణ అభివృద్ధి - రికార్డు స్థాయి గ్రామసభలు**

ఒకే రోజు రికార్డు స్థాయిలో గ్రామసభలు నిర్వహించడం ద్వారా ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యామని పవన్ గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని, పార్టీలు వేరైనా రాష్ట్ర హితం కోసం కలిసి పని చేస్తున్నామని తెలిపారు. రాయలసీమ వెనుకబాటుతనం, నీటి వనరులు, పారిశ్రామికీకరణపై ముఖ్యమంత్రి త్వరలోనే మాట్లాడతారని చెప్పారు. అలాగే పర్యాటక రంగంలో 10 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 13,300 గ్రామపంచాయతీలలో గ్రామసభలు జరపడం ఒక కొత్త రికార్డని అన్నారు.

**మౌలిక వసతులు - రోడ్లు, నీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలు**

పవన్ కళ్యాణ్ వివరించిన ప్రకారం, ఇప్పటివరకు 2007 కి.మీ. బీటీ రోడ్లు, 4000 కి.మీ. సీసీ రోడ్లు నిర్మించారు. 1.5 లక్షల చెరువులను తవ్వి 1 టీఎంసీ నీటిని నిల్వ చేయగలిగారు. మూగజీవాల కోసం 1500 పైగా నీటి తొట్లు, 22,518 మినీ గోకులాలు ఏర్పాటు చేశారు. అడవితల్లి బాట కార్యక్రమంలో భాగంగా, కేంద్రం సహకారంతో 1069 కి.మీ. రోడ్లు నిర్మించగా, గర్భిణీ స్త్రీలకు సౌకర్యవంతమైన రవాణా అందిస్తున్నారని తెలిపారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.7910 కోట్లతో నీటి ప్రాజెక్టులు ప్రారంభించామని చెప్పారు.

## డిప్యూటీ సీఎం ఫొటోలపై అభ్యంతరం తెలుపుతూ పిల్..

## మొట్టికాయలు వేసిన కోర్టు

అంశాల్లో సాధారణంగా హైకోర్టులు, సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేస్తుంటారు. అయితే, తాజాగా ఆంధ్రప్రదేశ్‌కి చెందిన ఓ వ్యక్తి వేసిన పిల్.. హైకోర్టుకు ఆగ్రహం తెప్పించింది. ఉద్దేశపూర్వకంగా ఇలాంటి పనికిరాని పిల్ వేసి కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని పిటిషనర్‌కు హైకోర్టు మొట్టికాయలు వేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలు చట్టబద్ధంగా అనుమతి లేకుండా పెడుతున్నారని రైల్వే ఉద్యోగి కొండలరావు.. హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఫోటోల విషయంలో ప్రభుత్వం ఒక విధానం తీసుకునే వరకు డిప్యూటీ సీఎం ఫోటోలను తొలగించాలని కొండలరావు కోరారు. ఈ పిల్‌లో జీఏడీ ముఖ్య కార్యదర్శి, సహాయ కార్యదర్శి, పౌరసంబంధాలశాఖ డైరెక్టర్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లను వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా పేర్కొన్నారు. అయితే, ఈ పిల్‌ను హైకోర్టు కొట్టేసింది. డిప్యూటీ సీఎం ఫోటో ఏర్పాటుపై నిషేధం ఎక్కడుందని పిటిషనర్‌ను కోర్టు ప్రశ్నించింది. రాజకీయ కారణాలతో పిల్ వేశారని పేర్కొంటూ.. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం దాన్ని కొట్టేసింది. ప్రజలకు, సమాజానికి ఉపయోగపడే పిల్‌లు వేయాలని పిటిషనర్‌కు సూచించింది. ఈ పిల్ రాజకీయ దృష్టితో, ఉద్దేశపూర్వకంగా దాఖలు చేసినట్లుగా కోర్టు అభిప్రాయపడింది. రాజకీయ లబ్ధికోసం కోర్టును వాడుకోవడం సరికాదని హైకోర్టు హెచ్చరించింది. నిజమైన ప్రజా ప్రయోజనాల పిటిషన్లను మాత్రమే విచారిస్తామని స్పష్టం చేసిన కోర్టు.. ప్రతి ఒక్కరూ చట్ట ప్రకారం కోర్టును ఆశ్రయించాలని సూచించింది. ఇది ప్రజల బాధ్యతని.. సమాజానికి ఉపయోగపడే విషయాలపై వేసిన పిటిషన్లను మాత్రమే కోర్టు పరిశీలిస్తుందని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే, హైకోర్టు తీర్పుపై తిరుపతి జనసేన నేత కిరణ్ రాయల్ స్పందించారు. పవన్ కళ్యాణ్ ఫోటోలు చూసి వైసీపీ పేటీఎం బ్యాచ్ దడుసుకుంటోందని ఆయన వ్యాఖ్యానించారు.

## నేపాల్‌లో ఏపీ వాసులను సేఫ్‌గా తెస్తాం : మంత్రి లోకేష్

మంత్రికి తెలిపారు. గౌశాలలో 90 మంది, పశుపతి నగరంలో 55, బఫాల్‌లో 27, సిమిల్‌కోట్‌లో 12 మంది, ఇతర ప్రాంతాల్లో మరికొంతమంది ఉన్నట్లు వెల్లడించారు. ఖాట్మండ్ నుంచి విశాఖకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి వారిని ఎపి రాష్ట్రానికి రప్పించాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు. బాధితులకు తక్షణ సాయం, తరలింపుపై అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ప్రతి 2 గంటలకు బాధితుల క్షేమ సమాచారం తెలుసుకోవాలని స్పష్టం చేశారు.

**కేంద్రం సాయంతో సురక్షితంగా తెస్తాం : లోకేష్**

నేపాల్‌లో చిక్కుకున్న పలువురు తెలుగువారితో మంత్రి లోకేష్ వీడియో కాల్‌లో మాట్లాడారు. మహిళలు సూర్యప్రభ, రోజారాణి అక్కడి పరిస్థితులను మంత్రికి వివరించారు. ముక్తినాథ్ దర్శనానికి వెళ్లి చిక్కుకున్నామని సూర్యప్రభ తెలిపారు. హోటల్ గది నుంచి బయటకు రావొద్దని, ప్రతి 2 గంటలకు ఓసారి అధికారులు సంప్రదింపులు చేస్తారని సూచించారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొస్తామని బాధితులకు లోకేష్ భరోసా ఇచ్చారు.

**ఎపి భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వం హెల్ప్‌లైన్ శొ**

%నేపాల్‌లో చిక్కుకున్న ఎపి వాసుల కోసం ఢిల్లీలోని ఎపి భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వం హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. రాష్ట్రానికి చెందిన వారు ఏదైనా అత్యవసర సహాయం కోసం ౦91 9818395787, %ఝూచీ=ఝూ% 24/7 హెల్ప్ లైన్ నంబర్లు 0863 2340678, వాట్సప్: ౦91 8500027678, ఈ-మెయిల్ : helpline@apnrts.com, info@apnrts.com% ద్వారా సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. మరోవైపు ఖాట్మండ్ లోని భారత రాయబార కార్యాలయంలోనూ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు. ౦977-980 860 2881 / ౦977- 981 032 6134 నంబర్లకు సాధారణ కాల్స్‌తో పాటు వాట్సప్‌లోనూ సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## గత ఐదేళ్లలో ఇలా ఉండేదా? : వైఎస్.జగన్

ఆయన నియోజకవర్గంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. సమయానికి ఎరువులు అందిస్తే రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి దేనికి ? అని ప్రశ్నించారు. రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతులకు అందాల్సిన ఎరువులు బ్లాక్‌మార్కెట్‌లో స్కాంలకు గురవుతున్నాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీనిని నిరసిస్తూ.. రైతుల పక్షాన రైతులతో కలిసి ఆర్డీవోలకు అర్జీలు ఇచ్చే కార్యక్రమం చేశామన్నారు. వైసిపి కార్యక్రమాన్ని అడ్డుకుంటూ.. పోలీసులు అణగదొక్కే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. వైసిపి నేతలకు ఎక్కడికక్కడే నోటీసులు ఇచ్చారని తెలిపారు. రైతులకు మద్దతు ఇవ్వడం తప్పా చంద్రబాబూ ? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా ? అని అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస బాధ్యతలు నిర్వహించడం లేదు అని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వైఎస్.జగన్ ధ్వజమెత్తారు. గత ఐదేళ్లలో ఇలా ఉండేదా ? మా పాలనలో రైతులు రోడ్డెక్కడం చూశారా ? అని జగన్ ప్రశ్నించారు.

## నేపాల్‌లో తీవ్ర ఉద్రిక్తత..

దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించింది. కొన్ని రోజులుగా జరుగుతున్న నిరసనల పేరుతో కొందరు అరాచక శక్తులు దేశంలో విధ్వంసం సృష్టిస్తున్నాయని సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. బుధవారం జరిగిన ఆందోళనల్లో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులను ధ్వంసం చేయడంతో పాటు పలుచోట్ల నిప్పుపెట్టిన ఘటనలు చోటుచేసుకున్నాయి. దేశ ప్రధాన పరిపాలనా కేంద్రమైన సింఘ్ దర్బార్, సుప్రీంకోర్టు భవనాలకు ఆందోళనకారులు నిప్పుపెట్టడంతో పరిస్థితి చేయిదాటిపోయింది. ఈ క్రమంలో పౌర యంత్రాంగం విఫలమవడంతో తాము జోక్యం చేసుకోవాల్సి వచ్చిందని సైన్యం స్పష్టం చేసింది. "ఆందోళనల ముసుగులో కొందరు వ్యక్తులు, సమూహాలు విధ్వంసం, లూటీలు, దహనాలకు పాల్పడుతున్నారు. ప్రజలపై దాడులు చేసే ప్రమాదం కూడా ఉంది" అని సైన్యం తన ప్రకటనలో వివరించింది. రోడ్లపైకి వచ్చిన సైనిక సిబ్బంది, కర్ఫ్యూ అమలు గురించి ప్రజలకు ప్రకటనలు చేస్తున్నారు. విధ్వంసక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఆంక్షల సమయంలో అంబులెన్సులు, పారిశుధ్య వాహనాలు, ఆరోగ్య కార్యకర్తల వాహనాల వంటి అత్యవసర సేవలకు మినహాయింపు ఉంటుందని తెలిపారు. ఇప్పటికే హింసాత్మక ఘటనలకు సంబంధించి 27 మందిని అరెస్ట్ చేసినట్లు సైన్యం వెల్లడించింది. మరోవైపు, ప్రధాని కేపీ శర్మ ఓలీ రాజీనామా నేపథ్యంలో దేశ రాజకీయ భవిష్యత్తుపై చర్చించేందుకు ముందుకు రావాలని నిరసనకారుల ప్రతినిధులను సైన్యం కోరినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. పరిస్థితిని బట్టి కర్ఫ్యూను పొడిగించే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## ఏపీలో పీపీపీ విధానంలో 10 కొత్త మెడికల్ కాలేజీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

కేపీఎంజీ అడ్వయిజరీ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన అధ్యయన నివేదికల ఆధారంగా ప్రత్యేక కమిటీ తయారు చేసిన సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది. దీంతో వైద్య మౌలిక సదుపాయాల సంస్థ తక్షణమే అవసరమైన నిర్మాణ చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ అయ్యాయి. వైద్య విద్య విస్తరణతో పాటు ఆరోగ్య సేవలకు బలమైన మద్దతు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వైద్య విద్యలో విద్యార్థుల అవకాశాలు పెరగడంతోపాటు, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆరోగ్య సేవల ప్రాప్యత మరింత మెరుగవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత సులభంగా అందే అవకాశం ఉంది.












## సూపర్ సిక్స్.. సూపర్ హిట్ విజయోత్సవ
# మహాసభ చిత్రమాలిక










# వయో వృద్ధుల చట్టాలపై విస్తృత అవగాహన కల్పించాలి..

**-అక్టోబరు 1న ఘనంగా వృద్ధుల దినోత్సవం నిర్వహించాలి..-వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం అండగా నిలుస్తోంది..-జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**







ఏలూరు న్యూస్, సెప్టెంబర్ 10, తెలుగు రాష్ట్ర ప్రతినిధి,

వయో వృద్ధులను ఇబ్బందులకు గురిచేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో వయో వృద్ధుల చట్టం 2007, 2011 నిబంధనల ప్రకారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ, మరియు సంక్షేమ చట్టం 2007,2011, సంక్షేమ నియమావళిపై ముద్రించిన అవగాహన కరదీపికను కమిటీ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులతోపాటు టెలీకాన్ఫిరెన్స్ ద్వారా సబ్-కలక్టర్, నూజివీడు రెవెన్యూ డివిజినల్ అధికారి, జంగారెడ్డిగూడెం వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ వయో వృద్ధుల సంరక్షణకు ఉద్దేశించిన చట్టాలపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో వయో వృద్ధుల సంక్షేమంతోపాటు వారి సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం చేదోడు వాదోడుగా నిలుస్తుందని కలెక్టర్ వెట్రిసెల్వి భరోసానిచ్చారు. దీనిపై ప్రముఖులైన వయో వృద్ధుల అసోసియేషన్, వయో వృద్ధుల జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేశారు. వయో వృద్ధుల హక్కులను ప్రోత్సహించడం, వారిని రక్షించేందుకు లక్ష్యంగా చట్టాలు రూపొందించబడ్డాయన్నారు. వయో వృద్ధుల సంక్షేమ చట్టం 2007,2011,2022 లపై విస్తృతంగా ప్రజలకు ముఖ్యంగా వయో వృద్ధులకు అవగాహన కల్పించాలన్నారు. వృద్ధుల సమస్యలను పరిష్కరించే దిశగా వృద్ధులకు రక్షణ కల్పించేందుకు పోలీస్ శాఖలో ఒక నోడల్ అధికారిని నియమించేందుకు, ప్రతి పోలీస్ స్టేషన్ లో వాలంటరీ కమిటీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్.టి.సి. బస్సు ల్లో వృద్ధులకు కేటాయించిన సీట్లలో వారు కూర్చోనే అవకాశాన్ని కల్పించేందుకు బస్ కండక్టర్ లకు ఓరియంటేషన్ నిర్వహించాలన్నారు. ఆసుపత్రులు, బ్యాంకులు, వివిధ పుణ్యక్షేత్రాల్లో ఎక్కువసేపు వేచివుండకుండా వృద్ధులకు ప్రాధాన్యతనిచ్చివారి పని ముగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా సీనియర్ సిటిజన్లు ఇబ్బందులకు గురైనపుడు సమాచారం అందించేందుకు టోల్ ఫ్రీ నెంబరును ఏర్పాటు చేయాలని వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో షెల్టర్ ఫర్ అర్బన్ హెూంలెస్ కింద ఏలూరు, నూజివీడు లో ఎన్ జివోల ఆధ్వర్యంలో వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేసేందుకు సంబంధిత ప్రతిపాధనలు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వయోవృద్ధుల ఆస్తులు వారి పిల్లలు మోసగించి వ్రాయించుకొని తదుపరి వారి ఆలనా, పాలనా చూడక వదిలివేస్తున్న దరిమిళ సదరు రిజిస్ట్రేషన్లను అరికట్టుటకు గాను దస్తావేజు లేఖర్లకు, స్టాంపు వెండర్లకు సబ్ రిజిస్ట్రార్ లకు సీనియర్ సిటిజన్స్ చట్టంపై అవగాహన కలిగించేందుకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఆస్తులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ సమయంలో వృద్ధులు మోసాలకు గురికాకుండా వారికి అర్ధమయ్యే రీతిలో జిల్లా రిజిస్ట్రేషన్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద అవగాహన బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పిహెచ్ సిలో వయో వృద్ధులకు వైద్యం అందించేందుకు ప్రత్యేకంగా రెండు బెడ్లు కేటాయించాలని సూచించారు. జిల్లాలో సీనియర్ సిటిజన్స్ కేసులకు సంబంధించి డివిజన్ స్థాయిలో మెయింట్ నెన్స్ ట్రిబునల్స్ కు 642 క్లైయిమ్స్ అందగా వాటిలో ఇంతవరకు 515 పరిష్కరించగా మరో 127 పరిష్కార దిశగా ఉన్నాయి. జిల్లా స్థాయిలో అపిలేటెడ్ కోర్టులో 10 క్లైయిమ్స్ రాగా వాటిలో 9 పరిష్కరింపబడగా 1 పరిష్కార దశలో ఉన్నది. డివిజన్ స్దాయిలో ఇందుకు సంబంధించి వచ్చిన క్లైయిమ్స్ ను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వయో వృద్ధుల క్లైయిమ్స్ పరిష్కారంలో కన్సలైజేషన్ ఆఫీసర్లను నియమించాలని జంగారెడ్డిగూడెం ఆర్డివోను కలెక్టర్ ఆదేశించారు. ఘనంగా అక్టోబరు 1న వృద్ధుల దినోత్సవం..జిల్లాలో అక్టోబరు 1న వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 21 నుండి 30వ తేదీ వరకు వివిధ పోటీలు, వైద్య శిబిరాలు, కుటుంబ సంబంధిత కార్యక్రమాలు తదితరాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. డివిజన్ స్దాయిలో యూత్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ వారి సహకారంతో స్థానిక కళాశాలల ప్రిన్సిపాల్స్, సీనియర్ సిటిజన్ల అసోషియేషన్ల సభ్యులతో ప్రతిజ్ఞ, వర్క్ షాప్ లు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో వృద్ధులతో కలిసి విద్యార్ధులకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా వృద్ధుల తమ జీవిత విశేషాలను, విలువలను విద్యార్ధులకు తెలియజేసేలా చూడాలన్నారు. వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, వైద్య శిబిరాలు నిర్వహించడం చేయాలన్నారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో సీనియర్ సిటిజన్స్ కు సత్కరించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఎపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ వి. నారాయణమూర్తి, కార్యదర్శి కె. రామచంద్రరావు, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు శివరామకృష్ణ, కమిటీ సభ్యులు వి. సత్యనారాయణ, ఎ. నిర్మల, ఏలూరు ఆర్డిఓ ఎం. అచ్యుత అంబరీష్, డిఎస్పీ శ్రావణ్ కుమార్, జిల్లా రిజిస్ట్రార్ కొమ్మినేని శ్రీనివాసరావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జెడ్పి సిఇ ఎం. శ్రీహరి, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్ కుమార్, డిపివో కె. అనురాధ, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎ. రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







అనంతపురం జిల్లా అనంతపురం లో “” సూపర్ సిక్స్ - సూపర్ హిట్ “” సభ వేదిక వద్ద ధర్మవరం నియోజకవర్గం కోర్డినేటర్ అమలాపురం గౌరవ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

## జకార్ రాజు 25 వ వర్ధంతి - విగ్రహావిష్కరణ..

ఉప్పలగుప్తం : సెప్టెంబర్ 10(తెలుగురాష్ట్రం ప్రతినిధి )



ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి గ్రామం సింగరాయపాలెం జకార్ రాజు కాలనీ నందు జంపన సూర్యనారాయణ రాజు ( జకార్ రాజు) 25 వ వర్ధంతి సందర్భం విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాలరామం, భీమనపల్లి సొసైటీ అధ్యక్షులు అకేటి శ్రీనివాస్ (పెద్ద) పాల్గొని విగ్రహావిష్కరణ ముఖద్వారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జకార్ రాజు చారిటబుల్ ట్రస్ట్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెడ్ యునైటెడ్ హాస్పటల్ వారి పర్యవేక్షణలో ఏర్పాటుచేసినమెడికల్ క్యాంపు కు సుమారు 400 మంది విచ్చేసి సేవలను వినియోగించుకున్నారు ఈ మెడికల్ క్యాంపులో ఉచిత కళ్ళజోళ్ళు, కాన్సర్ ట్రస్ట్ బ్లడ్ టెస్ట్ రిపోర్టులను 15 వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు సింగరాయపాలెం జకార్ రాజు కాలనీ వద్ద అందించడం జరుగుతుందని జకార్ రాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లయన్ జంపన సుమన్ వర్మ గారు తెలిపారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

# ఆడిటర్‌గా వచ్చి రూ.2.50 కోట్ల బంగారంతో ఉడాయించాడు!

## -చింతలపూడి ఫైనాన్స్ కంపెనీలో భారీ చోరీ



చింతలపూడి, సెప్టెంబర్ 10(తెలుగురాష్ట్రం విలేఖరి): ఆడిటింగ్ కోసం వచ్చానని నమ్మించి, సిబ్బంది కళ్లుగప్పి ఏకంగా రెండున్నర కోట్ల రూపాయల విలువైన బంగారంతో ఉడాయించాడో కేటుగాడు. సినిమాను తలపించే ఈ భారీ మోసం ఏలూరు జిల్లా చింతలపూడిలో వెలుగుచూసింది. ప్రధాన కార్యాలయం నుంచి ఆడిటర్‌గా వచ్చిన వ్యక్తి చేసిన ఈ పని స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. చింతలపూడిలోని కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్ సంస్థకు మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో వడ్లమూడి ఉమామహేశ్ అనే వ్యక్తి వచ్చాడు. తాను విజయవాడ హెడ్ ఆఫీస్ నుంచి ఆకస్మిక తనిఖీ కోసం వచ్చానని, ఆడిటర్‌నని బ్రాంచ్ మేనేజర్ యాదాల ప్రవీణ్ కుమార్, క్యాషియర్ అమృతాల ఆశను నమ్మించాడు. ఖాతాదారుల తాకట్టు బంగారం ప్యాకెట్లను పరిశీలించాలని ఆదేశించాడు. దీంతో సిబ్బంది స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న 380 బంగారు ఆభరణాల ప్యాకెట్లను అతని ముందు ఉంచారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రతి ప్యాకెట్‌ను పరిశీలిస్తున్నట్లు నటిస్తూ ఉమామహేశ్ కాలయాపన చేశాడు. సాయంత్రం 5 గంటల సమయంలో మేనేజర్, క్యాషియర్‌ను కొబ్బరినీళ్లు తీసుకురావాలని బయటకు పంపాడు. వారు తిరిగి వచ్చి చూసేసరికి ఉమామహేశ్ కనిపించలేదు. అనుమానంతో సీసీటీవీ ఫుటేజీని చూడగా, ఉమామహేశ్ నగలన్నింటినీ తన బ్యాగులో సర్దుకుని వెళ్లిపోయిన దృశ్యాలు కనిపించాయి.అతను అపహరించిన బంగారం విలువ సుమారు రూ.2.50 కోట్లు ఉంటుందని సిబ్బంది తెలిపారు. ఈ ఘటనపై వారు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో పోలీసులు జిల్లావ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేశారు. నిందితుడు చింతలపూడి బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు ఎక్కి, మార్గమధ్యంలో దిగి మరో వాహనంలో తెలంగాణ వైపు పరారై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అతని కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి.

# ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి



తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం విలేకరి): భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన చిట్యాల ఐలమ్మను రజకులు స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర రజక చైతన్య సేవాసంస్థ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జొన్నాడ శ్రీనివాసు పిలుపునిచ్చారు. స్థానిక యాగర్లపల్లి రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రజక చైతన్య సేవా సంస్థ పట్టణ అధ్యక్షులు నారాయణపురపు నరసింహరావు అధ్యక్షత వహించారు. నాయకులు ఐలమ్మ చిత్ర పట్టానికి దండలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథి జొన్నాడ శ్రీనివాసు మాట్లాడుతూ ఐలమ్మ ధైర్యసాహసాలు ఎనలేనివని, ఆమె పోరాటం అందరిలో స్ఫూర్తి నింపిందని కొనియాడారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యశాలి ఐలమ్మ అని, ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అడ్డాల నరసింహారావు, య%శీ%డమూరి మహేష్, కోటిచుక్కల అవతారం, బోగెల్లి రాంబాబు జొన్నాడ కొండయ్య, వెలుదుటి శ్రీనివాసు, వేల్పూరి రమేష్, పాలమూరి అన్నవరం, పోలవరపు సతీశ్, తాపర్తి నాగరాజు, శీరందాసు అప్పారావు, కట్టు%శీ%గ నాగేశ్వరరావు, తణుకు సూర్యారావు, మడిచెర్ల శ్రీను, తీపర్తి శివప్రసాద్, పొట్టూరి త్రిమూర్తులు, కోటిచుక్కల అప్పుల రాముడు, కాకరపర్తి సత్యనారాయాణ, మడిచెర్ల చంద్రబాబు, కట్టుంగ సత్తనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి కొరకు బోరు వేయించిన ఎమ్మెల్యే



చింతలపూడి, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం విలేఖరి): చింతలపూడి నగర పంచాయతీలోని పాత చింతలపూడిలో త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు ఎమ్మెల్యే రోషన్ కుమార్ చొరవ తో కొత్త బోర్ వేసే ప్రక్రియ బుధవారం మొదలైంది. పాత చింతలపూడి లో త్రాగునీటి సమస్య పరిష్కరించాలంటూ పలువురు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేయడంతో తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నిధుల లభ్యత లేకపోయినప్పటికీ ప్రత్యేక చర్యలు తీసుకొని ఒక దాత సహకారంతో శాసనసభ్యులు రోషన్ కుమార్ బోరు వేసి మోటార్ బిగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో చింతలపూడి నగర పంచాయతీ టీడీపీ అధ్యక్షులు తాటి అప్పారావు, నగర పంచాయతీ టీడీపీ ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం, ఐ టీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు అనిష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సుధాకర్ రెడ్డికి నివాళులు అర్పించిన అఖిలపక్షం, ప్రజాసంఘాలు



రాజమండ్రి, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి): సిపిఐ జాతీయ పూర్వ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి విధానపరమైన పార్టీ పట్ల అంకితభావంతో పని చేసే వారని ఆయన అజాత శత్రువు అని, గ్రామీణ ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం యుపిఎ 1లో తీసుకురావడంలో ఆయన పాత్ర కీలకం అని అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జిల్లా సమితి ఆధ్వర్యంలో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అధ్యక్షతన నిర్వహించారు. అంతముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మృతికి సంతాపం ప్రకటించారు. ముందుగా ప్రముఖ వ్యాపారవేత్త కంటిపూడి సర్వారాయుడు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి అజాతశత్రువుగా వివాదరహితుడిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. కర్నూలు నుండి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ఢిల్లీ స్థాయికి ఎదిగారని తెలిపారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి ఆయన ఏనాడూ ఆలోచించలేదన్నారు. ఆ బాధ్యతలను ఆయన సతీమణి విజయలక్ష్మి నిర్వహించేవారని చెప్పారు. కమ్యూనిస్టు ఉద్యమం పునరేకీకరణ జరగాలని ఆయన ఆకాంక్షించారని అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి టీ. అరుణ్ మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం నిరంతరం పీడిత వర్గాల ప్రజలను ఐక్యం చేయడానికి కృషి చేశారని ఎప్పుడు నవ్వుతూ ఉండేవారని సోషలిజం కోసం పరితపించారని ఆయన ఆకాంక్ష నెరవేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సుధాకర్ రెడ్డి మృతి పట్ల దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ కార్యకర్తలు బాధ వ్యక్తం చేశారని తెలిపారు.దేశంలో మతోన్మాద రాజకీయాలు విజృంభిస్తున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆల్ ఇండియా నాయకుడిగా వివిధ రాష్ట్రాలు తిరుగుతూ విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించారాని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమం తిరుపతిలో ప్రారంభమై రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిందని తెలిపారు. అప్పట్లో ఏఐఎస్ఎఫ్ నాయకుడిగా సుధాకర్ రెడ్డి క్రియాశీల పాత్ర పోషించారన్నారు. ఆమాద్మీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోకల వరద రాజు సాది మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పూర్వపు జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు, గ్రామీణ కష్టజీవుల ఆశాజ్యోతి, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమ నేత కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఇటీవల అకస్మికంగా, అనారోగ్యంతో మరణించడం జరిగిందని ఆయన జీవితకాలం అహర్నిశలు గ్రామీణ కష్టజీవులు, పేదలు జీవన పరిస్థితులు మెరుగుపడాలని ఆకాంక్షించిన వ్యక్తి అని ఆయన అన్నారు.టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ లో జాతీయ, రాష్ట్ర స్థాయిలో పని చేశారు. అనంతరం పార్టీలో అత్యంత కీలకమైన పదవులలో ఉన్నప్పటికీ ఆయన అణగారిన వర్గాలను మరువలేదని అన్నారు. అఖిలపక్ష నాయకులు దాసిరెడ్డి బలరాం నాయుడు మాట్లాడుతూ 2004 సంవత్సరంలో ఎంపీ అయిన తర్వాత భారత పార్లమెంటులో యూపీఏ వన్ ప్రభుత్వంలో పార్లమెంటరీ కమిటీలో అసంఘటిత రంగ కార్మికుల జీవన పరిస్థితులు, వారి వేతనాలపై నియమించిన కమిటీకి చైర్మన్ గా వ్యవహరించి కార్మికులకు విద్య, వైద్యం, ఆరోగ్యం దినసరి వేతనాలు, పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఒక నివేదిక ఇచ్చారని ఆయన అన్నారు. జట్ల లేబర్ యూనియన్ అధ్యక్షుడు కె. రాంబాబు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రూపకల్పనకు ప్రధాన కృషి చేశారు. అటవీ హక్కుల సంరక్షణ చట్టం, సమాచార హక్కు చట్టం తో పాటు పేదలకు ఉపయోగపడే అనేక చట్టాలను తీసుకురావడంలో అగ్రగన్యుడు అయ్యాడు. సురవరం సుధాకర్ రెడ్డి మరణం పార్టీకి, వ్యవసాయ కార్మిక సంఘానికి తీరని లోటని ఆయన అన్నారు.ప్రజానాట్య మండలి సీనియర్ నేత బొడ్డు బుల్లబ్బాయి, రాష్ట్ర ఉపధ్యక్షులు మహంతి లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సీపీఐ కార్యదర్శిగా పనిచేసిన సమయంలో ప్రజా కళలను ప్రోత్సహించడం జరిగిందని వామపక్షాల పునరేకీకరణ జరగాలని బలంగా ఆకాంక్షించారని వారు తెలిపారు. ఈ సభలో టిడిపి మాజీ సిటీ అధ్యక్షులు రెడ్డి మణి, సిఐటియు జిల్లా కార్యదర్శి బి. పవన్, పూర్ణిమ రాజు, సీపీఐ నగర కార్యదర్శి వి. కొండలరావు, సహాయ కార్యదర్శి సప్పా రమణ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి పి.లావణ్య, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.త్రిమూర్తులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. జ్యోతిరాజు, తోట లక్ష్మణ్, ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి ఎస్. నౌరోజీ, మున్సిపల్ వర్కర్ యూనియన్ అధ్యక్షులు రెడ్డి రమణ, కార్యదర్శి అల్లం వెంకటేశ్వరావు, దుర్గమ్మ, కాకి శారద, జట్లు సంఘం అధికార బాడి నల్ల రామారావు, పి. దేవుడు బాబు, బాలకృష్ణ, వెంకట్రావు, మహిళా సమైక్య సీనియర్ నాయకులు ఎడ్ల లక్ష్మి, సేపిని రమణమ్మ, ఉమా, పిల్ల కొండమ్మ, వానపల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. సిపిఐ పార్టీ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతను సత్కరించిన ఎమ్మెల్యే బాలరాజు



జీలుగుమిల్లి, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం విలేఖరి): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ బుట్టాయిగూడెంలో జువాలజీ అధ్యాపకుడిగా పని చేస్తున్న గుర్రం గంగాధర రావు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపిక కావడం జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా 20 వేల రూపాయలు క్యాష్ బహుమతి, మెమొంటో మెడల్, సర్టిఫికెట్లను అందుకున్నారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గుర్రం గంగాధరరావుని సన్మానించి మేమొంటో అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బుట్టాయగూడెం పెద్దలు నాయకులు కరాటం రాంబాబు, కరాటం సాయి కరాటం రెడ్డి బాబు బుట్టాయిగూడెం గ్రామానికి, జిల్లాకి మంచి పేరు తీసుకొచ్చారని గంగాధర్ ని అభినందించి మెమొంటో అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులను చట్ట వ్యతిరేకులుగా చిత్రీకరించవద్దు: పాయం



ఎటపాక, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం విలేఖరి): గిరిజనేతర రైతులు విదేశాల నుండి, పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుండి ఇక్కడికి రాలేదని, పూర్వం నుండి ఇక్కడే ఉన్నారని, అటువంటి రైతులు తమ భూములు సాగు చేసుకుంటే చట్టరీత్యా నేరమంటూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బి. కిరణ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడులకు లేఖ ఇవ్వటం బాధాకరమని బిజెపి నాయకులు పాయం వెంకయ్య తన ఆవేదన వ్యక్తం చేశారు.త్వరలోనే రెండు లేదా మూడు సంవత్సరకాలంలో పూర్తి ప్యాకేజీ అందుకే ఈ ప్రాంతం వదిలి గెలిజనేత రైతులు ఈ ప్రాంతం వదిలే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తమకు పునరావాసం కల్పించిన చోట వెళ్లిపోతారని అటువంటి వారిపై సిపిఎం పార్టీ తప్పుడు ఉద్యమాల ద్వారా ఇబ్బందులు గురి చేయవద్దని కోరారు. ఈరోజు నందిగామ గ్రామంలో పోలవరం అఖిలపక్ష రైతులతో వెంకయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని రైతులు భయపడవద్దని ధైర్యం చెప్పారు.వాస్తవానికి గిరిజనుల గురించి సిపిఎం చేసే పోరాటం నమ్మదగింది కాదని గతంలో సిపిఎం వారు 10టీవీ పేరుతో, గిరిజనులు తుని కాకుల కార్మికుల నుండి వసూలు చేసిన 1200 కోట్లు ఏమయ్యాయని వెంకయ్య ప్రశ్నించారు. గిరిజనకు ఎందుకు తిరిగి ఇవ్వలేదు ఇది వాస్తవం కాదా? సిపిఎం గిరిజన నాయకులు ఆత్మవిమర్శ చేసుకుని ఆ పార్టీని ప్రశ్నించమన్నారు. గిరిజనేత్రులు స్వచ్ఛందంగా ప్రభుత్వాలు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సూచించిన నాన్ షెడ్యూల్ ఏరియాలో 1/70 లేని ప్రాంతంలో తరలి వెళ్లడం గిరిజన చట్టాల పట్ల వారికున్న గౌరవానికి నిదర్శనం అన్నారు.సిపిఎం పార్టీ ఒక రాజకీయ పార్టీగా కాకుండా దాని విధానాలు ఒక కుల సంఘంగా మారిందన్నారు. సిపిఎం నాయకులు బాబు బోరయ్య శబరి గోదావరి నదులలో రైతులు రైతులు ఇంజన్లు వాడవద్దు అని రైతునే బెదిరిస్తూ ఉన్నాడని అన్నారు ఇది వారి దిగజారుడుతనం అన్నారు. పకృతి వనరులు సిపిఎం సొంతమా అని ప్రశ్నించారు? గతంలో సిపిఎం మాజీ ఎమ్మెల్యేలు సున్నం రాజయ్య, కుంజా బుజ్జి గిరిజనులు, గిరిజనేత్రలు అన్నదమ్ములు అనే వారు. పోలవరం బ్యాక్ వాటర్ వచ్చేంత వరకు మీకు అండగా మేము ఉంటామని ఆనాటి సిపిఎం పాదయాత్రలో హామీ ఇచ్చిన విషయం మర్చిపోయారా? వ్యవసాయ తరుణంలో సిపిఎం చేస్తున్న పోరాటాల వల్ల స్థానిక కూలీలకు ఉపాధి లేక రైతులకు వ్యవసాయం లేక వ్యాపార వర్గాలు కూడా అన్ని వర్గాలు నష్టపోతారని తీవ్రంగా నష్టపోయిన పోలవరం నిర్వాసితుల రైతులపై సిపిఎం చేసే పోరాటం "ముల్గే నక్కపై తాటికాయ పడ్డట్లు" ఉన్నదని ఇప్పటికైనా సిపిఎం వైఖరి మార్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు, పెనుబల్లి సాయి గారు, వైసిపి నాయకులు తనికొండ వాసు, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పరెడ్డి వెంకాయమ్మ జ్ఞాపకార్థం ఉచిత మెగా వైద్య శిబిరం



జీలుగుమిల్లి, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం విలేఖరి): దర్భగూడెం గ్రామంలోని జంగారెడ్డిగూడెం రాజా హాస్పటల్ డాక్టర్ ముప్పన రాజేష్ రెడ్డి డాక్టర్ సుష్మ ముప్పన ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. బుధవారం పరెడ్డి వెంకాయమ్మ 13వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు పరెడ్డి శ్రీనివాసరెడ్డి, శారద దంపతులు వెంకాయమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వర్ధంతి సందర్భంగా గ్రామ పంచాయతీలో ఉన్న పేదలకు రోగులకు ఉచిత వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం వర్ధంతిని పురస్కరించుకొని ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం రాజా హాస్పిటల్ వారు చేస్తున్న సేవలు ఎనలేనివని వారు అందిస్తున్న వైద్య సేవలు మరువలేనివని మా గ్రామ నివాసి కావడం మాకు ఎంతో ఆనందంగా ఉందని ఈ ఏజెన్సీ ప్రాంతం జంగారెడ్డిగూడెంలో హాస్పటల్ నిర్మించడం పేదలకు నిరుపేదలకు ఆరోగ్య విషయాల పట్ల అనేక సలహాలు సూచనలు ఇస్తూ రోగులకు మంచి సేవలు అందిస్తున్నారని డాక్టర్ ముప్పన రాజేష్ రెడ్డి, డాక్టర్ సుష్మ ముప్పన దంపతులు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమం ముందుగా గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి రాంబాబు, పరెడ్డి లక్ష్మిరెడ్డి చేతుల మీదుగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ సున్నం ఉషారాణి, ఉప సర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి, ఎంపీటీసీ కంచర్ల సుధారాణి, తాటియాకుల గూడెం ఎంపీటీసీ సున్నం సురేష్, పైడిమర్ల జగన్మోహన్ రెడ్డి అంబటి పుల్లారెడ్డి పైడిమర్ల ప్రసాద్ రెడ్డి, పరెడ్డి పిచ్చిరెడ్డి, అలవాల వెంకటరెడ్డి, ముప్పిడి సురేష్ రెడ్డి, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, కంచర్ల పాండురంగారావు, నవాబ్ ఖాన్, పైడిమర్ల దుర్గా రెడ్డి, పుల్లారెడ్డి, కృష్ణారెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రాజా హాస్పిటల్ జంగారెడ్డిగూడెం వారిచే నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో డాక్టర్ ముప్పన రాజేష్ రెడ్డి డాక్టర్ సుష్మ, సిబ్బంది కలిసి 352మందికి వివిధ రకాల వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.

# వడ్డీ కార్పొరేషన్ చైర్మన్ కు బొరంపాలెం వడ్డీ కులస్తుల వినతి



టి. నర్సాపురం, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం విలేఖరి): పోలవరం నియోజకవర్గం బొర్రంపాలెం గ్రామం నుంచి వడ్డీ కులస్తులు వారి సొసైటీ చెరువుల సమస్య పరిష్కారం కోసం వడ్డీ కార్పొరేషన్ ఛైర్పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మీ వారి క్యాంప్ కార్యాలయంలో కలిసి సమస్య వివరిస్తూ వారి గ్రామంలో మత్స్యకారుల సొసైటీ చెరువుల సభ్యత్వం నుంచి 36 మంది పేర్లను తొలగించారని, ఆ 36 మందిని సొసైటీలో తిరిగి చేర్చాలని లేదా వారికి ప్రత్యేక సొసైటీ ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి ఘంటసాల వెంకటలక్ష్మి స్పందిస్తూ.. స్థానిక ఎమ్మెల్యేతో, మత్స్యకారుల కమిషనర్ తో మాట్లాడి మీ సమస్య పరిష్కారం అయ్యే విధంగా చేస్తాను అని హామీ ఇచ్చారు.

# ఎరువుల కొరతపై వైసీపీ అసత్య ఆరోపణలు ఎమ్మెల్యే శిరీషా దేవి

**రంపచోడవరం, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం విలేకరి):**



రాష్ట్రంలో ఎరువుల లభ్యత, సరఫరాపై నిజాలు ప్రజలకు స్పష్టంగా తెలియజేయడం అత్యవసరమని ప్రతీ కార్యక్రమాన్ని రాజకీయరంగంలోకి లాగి, రైతుల పేరుతో నాటకాలు ఆడటమే వైసీపీ పద్ధతని నియోజకవర్గం శాసనసభ్యురాలు శిరీషదేవి అన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం పై వైసీపీ అసత్య ఆరోపణలు పై తీవ్రంగా మండిపడ్డారు. ఫేక్ ప్రచారాలు, కుట్రలతో మోసం చేసే ప్రయత్నం చేస్తూన్నరని గత ఐదేళ్ల రైతుల కష్టాలను పట్టించుకోని జగన్ ఇప్పుడు రైతుల పేరు చెప్పడం డ్రామా తప్ప మరొకటి కాదన్నారు. మన రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ కోసం మొత్తం 6.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపు జరిగిందని, ఇప్పటివరకు రైతులు 6.11 లక్షల మెట్రిక్ టన్నులు వినియోగించారన్నారు. గత ఏడాది ఇదే తేదీ (సెప్టెంబర్ 10) వరకు 5.06 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేయగా, ఈ ఏడాది అదనంగా 1.04 లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కువగా రైతులు కొనుగోలు చేశారు. యూరియాతో పాటు డిఏపి మరియు ఇతర ఎరువులు కూడా 20% అధికంగా రైతులు కొనుగోలు చేశారు. ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నులు స్టాక్‌లో ఉన్నాయి. త్వరలోనే మరో 30 వేల మెట్రిక్ టన్నులు చేరతాయని, దేశీయ ఉత్పత్తి నుంచి మన రాష్ట్రానికి కేటాయించిన 80 వేల మెట్రిక్ టన్నులలో 12 వేల మెట్రిక్ టన్నులు చేరాయి. మిగతావి కూడా రాబోయే రోజుల్లో వస్తాయి. కేంద్రమంత్రి జేపీ నడ్డా జోక్యంతో కాకినాడ పోర్టుకు అదనంగా 7 రాక్స్ వస్తున్నాయని ఆమె అన్నారు. వైజాగ్, న్యూ మంగళూరు, రాయఘడ్ పోర్టుల నుంచి కూడా సరఫరా కొనసాగుతుందని రైతులు ఎక్కువగా యూరియానే వాడటానికి కారణం ధర తక్కువగా ఉండటమే. (45 కేజీల సంచి రూ.250, దీని మీద రూ.1900 సబ్సిడీని కేంద్రం భరిస్తోంది.)రబీ సీజన్ కోసం 9.38 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ప్రభుత్వం సిద్ధం చేస్తుందన్నారు. కాఫీ రైతులకు కొత్త తెగులు సమస్య వచ్చిన వెంటనే పంట తొలగించి పరిహారం అందజేస్తోందని, మార్కెట్ ఒడిదుడుకుల వలన ఇబ్బంది పడ్డ మామిడి, పగాకు, మిరప, కోకో రైతులకు తక్షణ సాయం అందజేస్తున్న మన్నారు. హెచ్‌డీ బర్లు పగాకు రైతులకు ?200 కోట్లు, మామిడి రైతులకు ?260 కోట్లు, కోకో రైతులకు ?20 కోట్లు విడుదల చేసి ఆదుకున్నామనిఅన్నదాత సుఖీభవ్ పథకం కింద తొలి విడతలోనే ?3,200 కోట్లు విడుదల చేశామని ఆమె తెలిపారుధాన్యం కొనుగోలుకు ?13,500 కోట్లు ఖర్చు చేసి, రైతులకు 24 గంటల్లోనే చెల్లింపులు చేశామని, వైసీపీ గతంలో రైతులను వీధుల్లోకి లాగి, మినిమమ్ సపోర్ట్ ప్రైస్ కోసం డిమాండ్ చేసినప్పుడు అరెస్టులు చేసిందని కాలువలు శుభ్రం చేయక వరదలతో రైతుల పంటలు నాశనం కావడాన్ని చూశారు. ధరల స్థిరీకరణ పేరుతో ఒక్క పైసా ఇవ్వలేదు. ఇప్పుడు రైతుల పేరుతో నాటకాలు ఆడుతూ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తోందని శిరీషా దేవి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రతి దశలో రైతులకు అండగా నిలబడి, ఎరువుల లభ్యతను పర్యవేక్షిస్తూ, సకాలంలో సరఫరా చేయడానికి కట్టుబడి ఉందన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఫ్రెండ్స్ ప్రీమియర్ లీగ్



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

రాజమండ్రి కోటిలింగాల పేటకు చెందిన కొర్నాని వీరబాబు ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ ప్రీమియర్ లీగ్ విజయవంతంగా ముగిసింది. ఆద్యంతం ఆసక్తికరంగా జరిగిన ఈ టోర్నీ లో వి ఎల్ పురం టీమ్, మధు వారియర్స్ టీమ్ లు ఫైనల్ కు చేరుకున్నాయి. ఫైనల్లో వి ఎల్ పురం టీమ్ విజయం సాధించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 3 టౌన్ సిఐ అప్పారావు హాజరై విజేత టీమ్ కు, ప్లేయర్లకు ట్రోఫీలు అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయని, వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. ఈ టోర్నమెంట్ ఇలానే కొనసాగాలని ఆకాంక్షించారు. క్రికెట్ మాత్రమే కాకుండా అన్ని క్రీడలోనూ ఇలాంటి పోటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా టోర్నీ ని నిర్వహించిన్న వీరబాబును అభినందించారు. ఆర్గనైజర్ వీరబాబు మాట్లాడుతూ, అందరికీ క్రీడల పట్ల ఆసక్తి కలిగించే విధంగా, అందరికీ అవకాశాలు కల్పించి ప్రోత్సహించేందుకు గానూ ఈ టోర్నీ ని ప్రారంభించడం జరిగింది అని, ఈ ట్రోర్నీ నిరంతరం కొనసాగిస్తామని అని తెలిపి, ముఖ్య అతిథిగా హాజరైన 3 టౌన్ సిఐ అప్పారావు కు కృతజ్ఞతలు తెలిపి, క్రీడాకారుల సమక్షంలో ఘనంగా ఆహ్వానించి, సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 3 టౌన్ కానిస్టేబుల్ కొండబాబు, రామకృష్ణ, మధు, చంద్రరావు, తరుణ్, బాధ్యత ఫౌండేషన్ అధ్యక్షులు గారా అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం



**కూనవరం, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

కూనవరంతో పాటు టేకులబోరు గ్రామంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సరికొత్తగా పంపించబడిన స్మార్ట్ రేషన్ కార్డులు, నిత్యవసర సరుకులు తాసిల్దార్ కే. శ్రీనివాస్, ఎంపీడీఓ జగన్నాధరావు, సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ ఆధ్వర్యంలో అందజేశారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా నివారించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశ పెట్టిందని ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ రేషన్ బియ్యం దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో ప్రభుత్వం సాంకేతికతను వినియోగించి స్మార్ట్ కార్డులు రూపొందించినట్లు తెలిపారు. ప్రతి కార్డులో క్యూఆర్ కోడ్ ఉంటుందని , కార్డు ద్వారా రేషన్ తీసుకున్న వెంటనే రాష్ట్ర , జిల్లా స్థాయిలో అధికారులకు సమాచారం అందేలా వ్యవస్థను ప్రభుత్వం తయారు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఇంటింటికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. ఇలా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రేషన్ పంపిణీలో పారదర్శకత, సమర్థత పెంచడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ దాసరి నరేంద్ర కుమార్, వైస్ ప్రెసిడెంట్ బుడుగుల బద్రి , తెలుగుదేశం మండల భారపాటి ప్రకాష్ రావు, తెలుగుదేశం నాయకులు గడ్డిపాటి ప్రసాద్, చెలికాని ఉమా, ఎస్ కే షఫీ, బిజెపి నాయకులు నోముల రామారావు, నోముల సత్యనారాయణ, వీఆర్వో వెంకన్న, వార్డు మెంబెర్ పండు, ఎడ్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పోలవరంలో యూరియా సరిపడా వుంది -ఎంఎల్ఏ చిర్రి బాలరాజు



**పోలవరం, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం విలేకరి):**

రైతుల పక్షాన ఎల్లప్పుడూ ఎన్డీఏ కూటమి నిలుస్తుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులకు యూరియా సహా అన్ని రకాల ఎరువులు ఎలాంటి కొరత లేకుండా సరఫరా అవుతున్నాయని, అయినప్పటికీ ప్రతిపక్షాలు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. వైసీపీ పార్టీకి చెందిన కొందరు రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని 24 సొసైటీల పరిధిలో కుక్కునూరులో 50 మె.టన్, వేలేరుపాడులో 25 మె.టన్, జీలుగుమిల్లిలో 60 మె.టన్, బుట్టాయిగూడెంలో 27 మె.టన్, పోలవరంలో 70 మె.టన్, కొయ్యలగూడెంలో 90 మె.టన్, టీ.నర్సాపురంలో 65 మె.టన్. %-% మొత్తం 370 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని ఎమ్మెల్యే వివరించారు. తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను మభ్యపెట్టే వారిపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం వ్యవసాయ అధికారులు, జీలుగుమిల్లి జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, టిడిపి మండల అధ్యక్షులు సుంకవెల్లి సాయి, కూటమి నాయకులు నాలి శ్రీనివాస్, కుంజ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా లారీలు సీజ్



**చింతలపూడి, సెప్టెంబర్ 10 (తెలుగు రాష్ట్రం విలేఖరి):**

చింతలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆంధ్ర నుంచి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలను పోలీసులు సీజ్ చేశారు. పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అధికారులు లారీలను చింతలపూడి తెలంగాణ సరిహద్దుల్లో చెక్ చేస్తే సుమారుగా 21 లారీ పట్టుబడినట్టు తెలుస్తుంది. ప్రతి లారీ ఆంధ్ర తెలంగాణ సరిహద్దు గ్రామాలు పేరు మీద బిల్లు ఉంటుంది. 20 టన్నుల బిల్లుకి 40 టన్నుల ఇసుక , 30 టన్నుల బిల్లుకి 60 టన్నుల ఇసుక, రవాణా అవుతున్నట్టు అధికారులు గుర్తించారు. తాళ్లపూడి, అన్నదేవరపేట, కొవ్వూరు ఇసుక ర్యాంపు దగ్గరలో ఉన్నటువంటి లారీ యజమానులు ట్రాక్టర్లతో వారి ఇంటి దగ్గరకు తోలించుకొని రాత్రిపూట లారీలోకి లోడ్ చేసుకుని ఎలాంటి బిల్లులు లేకుండా వస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఇసుక ర్యాంపు దగ్గరలో ఉన్నటువంటి లారీ యజమానులు ఉదయం ఫస్ట్ ట్రిప్ చింతలపూడి పేరు మీద బిల్లు తీసుకొని దగ్గర గ్రామాల్లో అన్లోడ్ చేసి అదే బిల్లు పేరు మీద ఇంటి దగ్గర ఉన్న ఇసుక లాట్ ని ఎత్తుకొని ఎలాంటి రుసుము చెల్లియకుండా తీసుకువచ్చి చింతలపూడి మండలంలో అమ్ముతున్నట్టు గుర్తిస్తున్న అధికారులు. లారీలకు అమర్చిన జిపిఎస్ ద్వారా లారీలు ఎక్కడి నుంచి ఎక్కడికి రవాణా చేస్తున్నారు అనేది అధికారులు గుర్తిస్తున్నట్టు తెలుస్తుంది. కొన్ని లారీలు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 120 ట్రిప్పులు ఇసుక రవాణా చేసుంటే అందులో సుమారుగా 90 ట్రిప్పులు తెలంగాణ రాష్ట్రానికి రవాణా అయినట్టు అధికారులు గుర్తిస్తున్నట్టు తెలుస్తుంది. కూటమీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా పేదలకు తక్కువ ధరలో ఇసుక అందిస్తుంటే కొంతమంది దీన్ని ఆసరాగా తీసుకొని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీస్ రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టుబడిన లారీలపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.


# భారీ వర్షంతో నిలిచిపోయిన రాకపోకలు



**పోలవరం, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం విలేకరి):**

పోలవరం మండలంలో బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం వరకు తుఫాన్ ప్రభావం కారణంగా భారీ నుంచి అతి భారీ వర్షం కురిసింది అకస్మాత్తుగా కురిసిన ఈ భారీ వర్షం వల్ల ప్రయాణికులకు రాకపోకలు నిలిచిపోయాయి. దీనితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లు జలమయం అయ్యాయి. పల్లపు ప్రాంతాల్లో నీరు చేరడంతో వీధిలో ఉన్న సిమెంట్ రోడ్డులు చెరువులా మారాయి. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగానే ఈ వర్షం వచ్చిందని అధికారులు తెలిపారు.

# పేదవారి ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా-ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**పోలవరం, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం విలేకరి):**

ఎన్డీఏ ప్రభుత్వం పేదవారి ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తోందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. కొయ్యలగూడెం బుధవారం మార్కెట్ యార్డ్ ఆవరణలో గుండె శస్త్రచికిత్స కోసం బాధితురాలికి రూ.2.50 లక్షల ఎల్.ఓ.సిను ఎమ్మెల్యే అందజేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి ఈ సహాయం అందించడం పట్ల వారు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు కొయ్యలగూడెం మండలానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు సుమారు రూ.2 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అందజేశారు. కొయ్యలగూడెం స్టేట్ బ్యాంక్ వీధిలో వినాయక చవితి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన గణపతి మండపానికి ఎమ్మెల్యే చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు ఎమ్మెల్యే చిర్రి బాలరాజును సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్, కరాటం ఉమా, టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తోట రవి, దుగ్గిన శ్రీనివాస్, కోన కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# చినార్కూర్ పంచాయతీలో నిత్యావసర సరుకులు పంపిణి



**కూనవరం, సెప్టెంబర్10 (తెలు గురాష్ట్రం విలేకరి):**

అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం చిన్నర్కూర్ పంచాయతీలో ప్రజలకు వరద నిత్యవసర సరుకులు పంపిణీ చేసారు. వరదల వల్ల సుమారు నెల 15 రోజులు ఎటువంటి పనులు లేకుండా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ జీవనం సాగిస్తున్నారని గ్రహించిన కూటమి ప్రభుత్వం ఈ నిత్యవసర సరుకులు సరఫరా చేసిందని అధికారులు, కూటమి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, సర్పచ్ సున్నం రాంబాబు, పీసా ఉపాధ్యక్షులు కారం ధరయ్య, సోడే ముత్తయ్య, పిసా కార్యదర్శి కుంజాఅనిల్, అధికారులు ఆర్ఐ చెల్లయమ్మ, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, వీఆర్వో ధర్మరాజు, పంచాయతీ సెక్రెటరీ రోజా, గ్రామస్తులు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్- సూపర్ హిట్ విజయోత్సవ సభలో ఎమ్మెల్యే సత్యప్రభ



**రౌతులపూడి, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ -సూపర్ హిట్ అనంతపురంలో నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమానికి ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బుధవారం "సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్" విజయోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, శాసనసభ్యురాలు బండారు శ్రావణి, భూమా అఖిలప్రియ, ఇతర ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే సత్యప్రభ కలుసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే ప్రజాసేవలో అందరూ కలిసి పని చేయాలనే సంకల్పాన్ని ఈ సమావేశం మరింత బలాన్ని ఇచ్చిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ అన్నారు.

# రైతులకు ఎరువులు పంపిణీ



వి.ఆర్. పురం, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం విలేఖరి):

అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖపల్లి పంచాయతీ పరిధిలోని అన్నవరం, ఉమ్మడివరం గ్రామాలలోని రైతులకు సర్పంచ్ పూనెం సరోజినీ, బంధం విజయలక్ష్మి చేతుల మీదుగా రైతులకు బుధవారం ఎరువులు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరోజిని మాట్లాడుతూ ఇటీవల సంభవించిన శబరి గోదావరి నదుల వరదల కారణంగా వాగు పొంగి ప్రవహించడంతో అన్నవరం ఉమ్మడివరం మధ్యలో ఉన్న బ్రిడ్జి పడిపోవడంతో రేఖపల్లి నుండి ఉమ్మడి వరం గ్రామానికి రైతులు ఎరువులు తీసుకువెళ్లాలంటే నానా అవస్థలుపడుతున్నారు. ఇవతల్లి ఒడ్డు నుండి అవతలి ఒడ్డు వరకు ఈ వాగులో నుండి మోసుకొని వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉందని అధికారులు స్పందించి తాత్కాలంగా రహదారి ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయం కాలంలో మండల కేంద్రానికి వచ్చి ఎరువులు, పురుగు మందులు వ్యవసాయ పనిముట్లు కోసం ఈ వాగు దాటే వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. గిరిజన ప్రాంతంలో వ్యవసాయ కాలం ప్రారంభం అవటంతో నెల రోజులు గడుస్తున్నా ఆలస్యంగా నైనా ఎరువులు రైతులకు అందుబాటులోకి రావడం చాలా శుభ పరిణామం అని, యూరియా నలభై టన్నులు ఈ వారంలో వస్తాయని రైతులు ఎవరు అధైర్య పడవద్దని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన రైతులకు ఐటీడీఏ ద్వారా వ్యవసాయ పనిముట్లు ఇచ్చినట్లయితే వ్యవసాయ పరంగా రైతులు అభివృద్ధి చెందుతారని, ఆర్థికంగా ముందుకు వెళ్తారని అవకాశం కల్పించడానికి ఐటీడీఏ పీవో కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల నాయకులు పోడియం శ్రీరామ్మూర్తి, నాయకులు పూనం కిరణ్, టిడిపి నాయకులు బుర్క కన్నారావు బొర్రా నరసింహారావు, పాయం రామారావు, శేఖర్, అగ్రికల్చర్ ఆఫీసర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిటీలో రూ.130 కోట్లతో అభివృద్ధి పనులు

## -ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 10(తెలుగురాష్ట్రం ప్రతినిధి):

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ15 నెలల్లో రాజమండ్రి నగరంలోని 42 వార్డుల్లో సుమారు రూ.130 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని,ఇటీవల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించి రూ.20 కోట్ల అంచనా వ్యయంతో పనులకు టెండర్లు పిలిచామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. 50 వ వార్డులో రూ. 40 లక్షల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన ఈ 15 నలల్లో 50 వ వార్డులో రూ. కోటి 77 లక్షలతో రోడ్లు, కాలువలు, పార్కుల వంటి అభివృద్ధి పనులు పూర్తి చేశామని రూ.30 లక్షల వ్యయంతో పనులు జరుగుతున్నామని, ఈ రోజు మరో 35 లక్షల పనులు జరుగుతాయని చెప్పారు. ఇవి కాకుండా రూ 2.50 కోట్లతో పనులు టెండరు దశలో ఉన్నాయని దీంతో ఈవార్డులో సుమారు రూ.5 కోట్లతో అభివృద్ధి జరిగినట్లని సగర్వంగా చెబుతున్నామని ఆయన వివరించారు.ఈ వార్డు టీడీపీ ఇన్చార్జి మరుకుర్తి రవి యాదవ్, టీడీపీ రాష్ట్ర నాయకులు, దళితరత్న కాశీ నవీన్ కుమార్, జనసేన,బీజేపీ కుటుంబ సభ్యుల సలహాలు సూచనలతో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆయా వార్డుల్లో ప్రజలు ఏ పని చేయాలని కోరితే ఆ పనులు చేపడుతున్నామని ఆయన చెప్పారు. అధికారం చేతిలో ఉందికదా అని తమ ఇష్టానుసారం పనులు చేపట్టి ప్రజాధనం దుర్వినియోగం చేయడంలేదని, ప్రజాప్రతినిధిగా తనకు తోచిన పనులు చేయడం కాకుండా స్థానిక ప్రజలు కోరినట్లుగా రోడ్లు, కాలువలు, పార్కులు తదితర అభివృద్ధి పనులు చస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఇంకా ఎక్కడ అభివృద్ధి పనులు కావాలో ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తే ఆ పనులు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్మీ కంపోస్ట్ తయారీలో మెలకువలు పాటించాలి

## -అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 10(తెలుగురాష్ట్రం ప్రతినిధి):

చెత్త సేకరణతో తయారుచేసే వర్మీ కంపోస్ట్ విధానంపై మెలకువలు పాటించాలని అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ అన్నారు. బుధవారం నారాయణపురం, గాదాలమ్మ నగర్ లోని వర్మీ కంపోస్ట్ యూనిట్లను ఆయన తనిఖీ చేశారు. చెత్త నుండి సంపద తయారు చేసేందుకు నిర్మించిన యూనిట్ లు నిరుపయోగం కాకుండా సంపద సృష్టించాలని ఈ సందర్భంగా అదనపు కమిషనర్ పేర్కొన్నారు. నగరంలో ప్రస్తుతం 5 చోట్ల ఐఓసీ, గాదాలమ్మనగర్, ఎంఎస్ఆర్ నగర్, గెయిల్ ఆఫీస్, నారాయణపురం పార్కులో వర్మీ కంపోస్ట్ యూనిట్లు వినియోగంలో ఉన్నట్లు వెల్లడించారు. ఇంటింటికి వెళ్లి పారిశుధ్య కార్మికులు సేకరించిన తడి చెత్తను వర్మీ కంపోస్ట్ యార్డులకి తరలించి, సేంద్రియ ఎరువుగా రూపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం సేంద్రియ వ్యవసాయం పట్ల రైతులు పెద్దఎత్తున మొగ్గ చూపుతున్నారన్నారు. అలాగే వివిధ రకాల వానపాములను ఉపయోగించడం ద్వారా సేంద్రీయ వ్యర్థాలను నిర్వహించవచ్చన్నారు. అవసరమైతే సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్ పెక్టర్లు, పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు.

# మహిళ మృతి దురదృష్టకరం

## -ఎమ్మెల్యే మిరియాల శిరీష



రాజవొమ్మంగి, సెప్టెంబర్ 10 (తెలుగురాష్ట్రం విలేఖరి):

లాగరాయి గ్రామంలో రెండు నెలల క్రితం జ్వరం వచ్చి తగ్గి, మరలా మరలా జ్వరం రావడంతో ఆగస్టు నెల 30 న జ్వరంతో భాధపడుతూ స్థానిక ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ,తగ్గక పోవడంతో ఏలేశ్వరం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది తర్వాత తగ్గకపోవడంతో కాకినాడ జిజిహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన కొంతం జగత్ జనని(30)పార్థివ దేహానికి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు విజయ భాస్కర్ నివాళులు అర్పించారు. వారి కుమారుడు సూర్య దీక్షిత్(5)ను చూసి చలించిపోయి, పదవ తరగతి వరకూ చదువు చదివించి, అతని బాగోగులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని అన్నారు. మట్టి ఖర్చుగా స్వంతనిధులు 10,000/- అందజేశారు.ఆరోగ్య శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇప్పటికే లాగరాయి కింద్ర, లబ్బర్తి లలో జ్వరాలు, కీళ్ళ నొప్పులతో భాధపడడం వల్ల మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేసి వైద్యం అందించడం జరిగిందని, రక్త పరీక్ష నమోనాలు సేకరించి పరీక్షలకు పంపడం జరిగిందని, రెండు రోజుల్లో వైద్య నిపుణుల బృందం కూడా ఈ గ్రామాల్లో పరిస్థితిని పూర్తిగా సమీక్షించడం జరుగుతుందన్నారు. పంచాయతీ సిబ్బంది కాలువల్లో మురుగు లేకుండా చూడడం, ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేయించడం, బ్లీచింగ్ మరియు దోమల నివారణ మందులు స్ప్రేయింగ్ వైద్య సిబ్బందితో కో ఆర్డినేషన్ చేసుకుని చెయ్యాలన్నారు. పరిశుభ్రంగా ఉండే విధంగా గ్రామస్థులను కూడా మోటివేట్ చెయ్యాలన్నారు.ఆరోగ్యకర సమాజమే కూటమి లక్ష్యమని అన్నారు. అందుకు అనుగుణంగా అందరూ పని చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఎంపీడీఓ యాదగిరేశ్వరరావు, తహసీల్దార్ అల్లు సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్, జనసేన పార్టీ అధ్యక్షుడు బొదిరెడ్డి త్రిమూర్తులు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేసిరెడ్డి శివ, టీడీపీ నాయకులు వాసంశెట్టి గంగాధర్, జీరెడ్డి వెంకటరమణ, గొర్లె సీతాంబరం, సూరిశెట్టి సురేష్, జడ్డంగి పార్టీ అధ్యక్షుడు కంఠపురెడ్డి వీరబాబు, గంటి మల్ల శ్రీను, శెట్టి సుబ్బారావు వానపల్లి చిట్టిబాబు, పసగడుగుల తేజ్, బచ్చ సత్యనారాయణ, రెడ్డి రాజు, వరహాలు, మాడెం శేషుబాబు, అప్పారావు, మాకిరెడ్డి లోవరాజు, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి సబ్ ఇన్స్పెక్టర్ నరసింహారావు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

# సెప్టెంబర్ 12న జాబ్ మేళా

## -జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 10(తెలుగురాష్ట్రం ప్రతినిధి):



తూర్పుగోదావరి జిల్లలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో, రాజమండ్రి అర్బన్ నియోజకవర్గంలోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో సెప్టెంబర్ 12వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు "జాబ్ మేళా" నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె. హరీష్ చంద్ర ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో రాయ్స్ కాపిటల్, ఎమ్సివి మోటార్స్, ఎమ్టిబి లిఫ్ట్స్ మరియు టీమ్ లీజ్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొని వివిధ ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లూ ఐటీఐ, ఇంటర్, ఏదైనా డిగ్రీ పూర్తిచేసినవారు, అలాగే అనుభవం గల అభ్యర్థులు (వయసు 19 నుంచి 30 సంవత్సరాలు) దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన వివరించారు. ఆసక్తి గల వారు ముందుగా తమ పూర్తి వివరాలతో https://tinyurl.com/jf1may 25 ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసిన అభ్యర్థులు బయో డేటా, ఆధార్ కార్డు, సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో ఇంటర్వ్యూ లకు హాజరుకావాలన్నారు. ఎంపికైన వారికి నేరుగా ఆయా కంపెనీలలో ఉద్యోగ నియామక అవకాశాలు కల్పించబడతాయని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 9533221189 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

# ఎయిడ్స్ రోగుల పట్ల వివక్ష తగదు : కలెక్టర్ ప్రశాంతి




రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 10(తెలుగురాష్ట్రం ప్రతినిధి):

అవగాహన, తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంఘం ఛైర్మన్ పి. ప్రశాంతి అన్నారు. బుధవారం హెచ్ఐవి, ఎయిడ్స్‌పై జిల్లా సమగ్ర వ్యూహం (దిశ) ఆధ్వర్యంలో వై జంక్షన్ నుంచి ఇస్కాన్ గుడి వరకు జరిగిన 'మారథాన్ 5కే - రెడ్ రన్'ను కలెక్టర్ ఎర్ర బెలూన్లు ఎగురవేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో పదివేలకు పైగా హెచ్ఐవి కేసులు ఉన్నాయని ఇవి పెరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టడానికి యువతకు ఈ వ్యాధిపై అవగాహన కలిగించడానికి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మద్దతుగా నిలవడానికి ఈ మారథాన్ 5కె రెడ్ రన్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనిని కేవలం ఒక వ్యాయామ కార్యక్రమంగా కాకుండా ఎయిడ్స్‌పై అవగాహనకు ఒక సాధనంగా చూడాలని పిలుపు ఇచ్చారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై చిన్న చూపు వివక్ష తగదని మిగిలిన వ్యాధుల వలె ఇది కూడా ఒక వ్యాధి అని తెలిపారు. రక్త మార్పిడి శస్త్ర చికిత్సల సమయంలో ఎయిడ్స్ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో హెచ్ఐవి కౌన్సిలింగ్, పరీక్షల కోసం 5 ఎస్ఎ ఐసిటిసి కేకంద్రాలు 38 పిహెచ్సి ఎఫ్ఐ ఐసిటిసి కేంద్రాలు 14 యుపిహెచ్సి కేంద్రాలు ఉన్నాయనీ తెలియ చేశారు. హెచ్ఐవి వ్యాధి గ్రస్తులకు చికిత్స అందించడానికి రాజమండ్రి జిజిహెచ్‌లో ఏఆర్‌టి కేంద్రం డిఎస్ఆర్సి క్లినిక్‌లు ఉన్నాయని చెప్పారు. రన్‌లో విజేతలుగా నిలిచిని పురుషుల, మహిళల ట్రాన్స్ జెండర్ విభాగాలలో ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచిన వారికి పదివేలు, ఏడు వేలు రూపాయల చొప్పున నగదు బహుమతి అందచేయడం జరిగిందనీ డాక్టర్ వసుంధర తెలిపారు. పోటీలో విజేతలు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే రన్‌లో పాల్గొంటారన్నారు. అక్కడ విజేతలుగా నిలిచిన వారు తదుపరి జాతీయ స్థాయి రన్‌లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడానికి సంచార సమీకృత సలహా, పరీక్ష కేంద్రం (మొబైల్ ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్)ను కలెక్టర్ ప్రశాంతి ప్రారంభించారు. ఈ మొబైల్ వ్యాన్ ద్వారా హెచ్ఐవి ప్రబలత అధికంగా గల ప్రాంతాలలో హెచ్ఐవి పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తామని చెప్పారు. హెచ్ఐవి సంబంధిత సమాచారం కోసం జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1097 ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా ఎయిడ్స్, కుష్టు, క్షయ నివారణ అధికారి డాక్టర్ వసుంధర, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యురాలు డా. గన్ని మహాలక్ష్మి, ఆర్ట్స్ కాలేజీ రెడ్ రిబ్బన్ కోఆర్డినేటర్ రవితేజ, విటి కళాశాల ప్రతినిధి జెజే విజయ్ ప్రకాష్, దిశ క్లస్టర్ మేనేజర్ ఆదిలింగం, జిల్లా సూపర్వైజర్ హరినాథ్ కుమార్, పిడి నాగరాజు, ప్రియదర్శిని, సాయి నర్సింగ్ కళాశాల, విటి కళాశాల విద్యార్థినులు, ఏఆర్టీ సెంటర్ వైద్యులు మరియు సిబ్బంది , రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ సభ్యులు జెడ్ విద్యార్థులు, యువత, అథ్లెట్ లు, నగర ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తంతేపూడి ఫౌండేషన్ ఫర్ బహుజన వెల్ఫేర్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



చింతలపూడి, సెప్టెంబర్ 10(తెలుగురాష్ట్రం విలేఖరి):

తంతేపూడి ఫౌండేషన్ ఫర్ బహుజన్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2047 నా కలల భారతదేశం వ్యాసరచన పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. మొదటి బహుమతి మేరీ ఇమ్మాక్యులేట్ స్కూల్ బి. హర్షిత గెలుచుకొనగా , ద్వితీయ బహుమతి శశి స్కూల్ ఎ. దినేష్ కార్తీక్, తృతీయ బహుమతి వై. లోకేష్ గెలుచుకున్నారు. విజేతలకు నగదు, మహానుభావుల జీవిత చరిత్ర పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కోరుకొల్లు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ కెమిస్ట్రీ లెక్చరర్ మూర్తి , లైన్స్ క్లబ్ చింతలపూడి ప్రెసిడెంట్ అడపా శ్రీను, లైన్ మెంబర్ అబ్బయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ ఆర్మీకి అంకితం ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి యొక్క ఉన్నతమైన ఆలోచనలను దేశం పట్ల ఉన్న ప్రేమ బాధ్యతలను చక్కగా ప్రతి విద్యార్థి తెలియపరిచారని, వారందరూ ఉన్నత శిఖరాలకు చేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ కార్యక్రమానికి సహకరించిన లైన్స్ క్లబ్ వారికి మరియు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి తంతేపూడి ఫౌండేషన్ ఫర్ బహుజన్ వెల్ఫేర్ ఫౌండర్ సెక్రెటరీ వరప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రగడవరం మహాత్మా గాంధీ జిల్లా పరిషత్ హై స్కూల్ లో మొక్కల పెంపకం.





చింతలపూడి న్యూస్, సెప్టెంబర్ 10, తెలుగు రాష్ట్రం ప్రతినిధి,

ఏలూరు జిల్లా చింతలపూడి, మండలం, ఫాతిమా పురం సోషల్ ఫారెస్ట్ అధికారుల,ఆదేశాల మేరకు, ఈరోజు ప్రగడవరం మహాత్మా గాంధీ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో, మొక్కలు నాటుతున్న, గ్రామ కమిటీ అధ్యక్షులు, తాళ్లూరి చినబాబు, ఎక్స్ ఎం పి టి సి, కనమతరెడ్డి. రాజశేఖర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, హనుమంతరావు, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, సంపూర్ణ,,తెలుగుదేశం,గ్రామ కమిటీ సెక్రటరీ. తాళం.చెన్నారావు, చిలుకూరి .శ్రీనివాసరెడ్డి, కస్టర్ ఇంచార్జ్, బుద్దాల. నాగవర్ధన్, మహాలక్ష్ముడు, మారేష్, విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు...

# ఎమ్మెల్యే తనయుని(కరణ్) పుట్టినరోజు సందర్భంగా మహిళలకు చీరలు పంచి అభిమానం చాటుకున్నా టి డి పి కార్యకర్త...







అమలాపురం :సెప్టెంబర్ 10(తెలుగురాష్ట్రం ప్రతినిధి )

ఈరోజు భట్నవిల్లి గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి నామడి తారక్ గారి అద్వర్యంలో అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు గారి కుమారుడు యువనాయకులు అయితాబత్తుల కరణ్ గారి పుట్టినరోజు వేడుకలు భట్నవిల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భట్నవిల్లి టి.డి.పి కార్యకర్తలు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మహిళలకు చీరలు పంచి పెట్టి అభిమానాని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో దాకారపు భీమేశ్వరావు, మెట్టి ప్రసాద్, పుణ్యమంతుల వెంకటేశ్వరావు, పుణ్యమంతుల రమేష్, కాట్రూ శ్రీనివాస్, నామడి శ్రీనివాస్, శెట్టిబత్తుల శ్రీను, నామాడి దివ్య శివ ప్రసాద్, కాట్రూ సత్యనారాయణ, గోపి ఆదినారాయణ, నేలపూడి రాజబాబు, కాట్రూ దుర్గాబాబు, ఇళ్ళ నాని, కన్నీపాముల శివ, మసాబత్తుల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు...

# 7 మ్యాచ్‌లు, 7 ఓటములు..

## తొలి మ్యాచ్‌లో అదృష్టంపైనే టీమిండియా విజయం

**భారత్ వర్సెస్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మధ్య ఆసియా కప్ రెండవ మ్యాచ్ దుబాయ్‌లో జరుగుతుంది. ఈ సమయంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో వాతావరణం చాలా భిన్నంగా ఉంటుంది. దీని కారణంగా, ముందుగా బ్యాటింగ్ చేసే జట్టుకు చాలా సహాయం లభిస్తుంది.**




ఆసియా కప్ 2025లో, భారత జట్టు దుబాయ్ మైదానంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. టీం ఇండియా గతంలో ఈ మైదానంలో ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆడింది. ఈ టోర్నమెంట్ ఫైనల్‌లో, భారత జట్టు న్యూజిలాండ్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించి ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను గెలుచుకుంది. అయితే, ఈసారి UAEలో వాతావరణం పూర్తిగా భిన్నంగా ఉంది. దీని కారణంగా, UAEతో జరిగే మ్యాచ్‌లో టాస్ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఎందుకంటే గత 7 మ్యాచ్‌లలో, రెండవ బ్యాటింగ్ చేసిన జట్టు ఓడిపోయింది. కాబట్టి, టీం ఇండియాకు అద్భుతమైన ఆటతో పాటు అదృష్టం కూడా అవసరం.

### టాస్ కీలక పాత్ర..

2025 ఆసియా కప్‌లో టాస్ కీలక పాత్ర పోషిస్తుంది. ముందుగా బ్యాటింగ్ చేసే జట్టుకే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. యూఏఈలో జరిగిన గత 7 మ్యాచ్‌లలో ఇది కనిపించింది. ఇక్కడ మొదట బ్యాటింగ్ చేసిన జట్టు అన్ని మ్యాచ్‌లలో గెలిచింది. వీటిలో 6 మ్యాచ్‌లు యుఎఇ ట్రై సిరీస్‌లో జరిగాయి.

ఇందులో, ముందుగా బ్యాటింగ్ చేసిన జట్టు అన్ని మ్యాచ్‌లను గెలుచుకుంది. అయితే ఆసియా కప్ 2025 మొదటి మ్యాచ్‌లో, ఆఫ్ఘనిస్తాన్ ముందుగా బ్యాటింగ్ చేసి హాంకాంగ్‌పై భారీ విజయాన్ని నమోదు చేసింది. కాబట్టి, UAEతో జరిగిన మొదటి మ్యాచ్‌లో, టీమ్ ఇండియా కూడా అదృష్టంపై ఆధారపడవలసి ఉంటుంది.

### టీం ఇండియాకు అదృష్టం కావాల్సిందేనా..

2025 ఫిబ్రవరి–మార్చిలో టీం ఇండియా యుఎఇలో ఛాంపియన్స్ ట్రోఫీ ఆడింది. ఆ సమయంలో వాతావరణం కొంచెం చల్లగా ఉంది. కానీ ఈసారి యుఎఇలో వాతావరణం చాలా వేడిగా ఉంది. పగటిపూట ఉష్ణోగ్రత 41ళీ%జ%, రాత్రి 31ళీ%జ% మధ్య ఉంటుంది. దీని కారణంగా, పిచ్ కూడా అదే విధంగా ప్రవర్తిస్తుంది. ముందుగా బ్యాటింగ్ చేసే జట్టు సులభంగా పరుగులు చేస్తుంది. కానీ, రెండవ ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసే జట్టు చాలా ఇబ్బంది పడుతుంటుంది. ఎందుకంటే, ఆ సమయంలో బంతి బ్యాట్‌పై ఆగిపోతుంది. ఈ కారణంగా, బ్యాటింగ్ చేయడం అంత సులభం కాదు.

ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 9 వరకు యూఏఈతో మొత్తం 7టీ 20 ఐ మ్యాచ్‌లు జరిగాయి. ఈ మ్యాచ్‌లన్నింటిలోనూ మొదట బ్యాటింగ్ చేసిన జట్టు గెలిచింది. భారత్ వర్సెస్ యూఏఈ మధ్య జరిగే మ్యాచ్‌లో టాస్ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. దీంతో పాటు, ఆటగాళ్ల ఫిట్‌నెస్ కూడా కఠిన పరీక్షకు గురవుతుంది.

# కోతి చేసిన పనికి కేజీ బరువు తగ్గిన రింకూ సింగ్

**టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రింకూ సింగ్ ప్రస్తుతం ఆసియా కప్ కోసం యూఏఈలో ఉన్నారు. అయితే, ఈ టోర్నమెంట్ ప్రారంభానికి ముందు ఆయన గురించి ఒక ఆశ్చర్యకరమైన విషయం వెలుగులోకి వచ్చింది. చిన్నప్పుడు ఒక కోతి అతని చేతి మాంసాన్ని కొరికి తినేసిందని, దాని వల్ల అతని చేయి ఒక కేజీ బరువు తగ్గిందని రింకూ సింగ్ స్వయంగా వెల్లడించారు.**

భారత స్టార్ ఆల్ రౌండర్ రింకూ సింగ్ ప్రస్తుతం యూఏఈలో జరుగుతున్న ఆసియా కప్ 2025 కోసం టీమిండియాతో ఉన్నాడు. ఈ టోర్నమెంట్‌లో భారత్ తమ తొలి మ్యాచ్‌ను ఆతిథ్య జట్టు యూఏఈతో ఆడనుంది. ఈ మ్యాచ్‌కి ముందు రింకూ సింగ్ తన జీవితానికి సంబంధించిన ఒక షాకింగ్ నిజం చెప్పాడు. తన చేతి మాంసాన్ని ఒక జంతువు తినేసిందని, దానివల్ల తన చేతి బరువు ఒక కేజీ తగ్గిపోయిందని రింకూ చెప్పాడు. ఆసియా కప్ కోసం యూఏఈ బయలుదేరే ముందు రింకూ సింగ్, రాజ్ శమానీతో ఒక పోడ్‌కాస్ట్ ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఆ ఇంటర్వ్యూ ఆసియా కప్‌లో భారత జట్టు ప్రచారం మొదలవడానికి ఒక రోజు ముందు విడుదలయింది. అందులో రింకూ తన జీవితంలో జరిగిన ఒక భయంకరమైన సంఘటన గురించి చెప్పాడు. తన ఎడమ చేయి బరువు కుడి చేతి కంటే ఒక కేజీ తక్కువగా ఉందని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచాడు.

### రింకూ సింగ్ చేతిని పట్టుకున్న కోతి

“నా చిన్నతనంలో నేను మా అన్నయ్యతో కలిసి వర్షంలో పొలాల వైపు వెళ్తున్నాను. అప్పుడు ఒక కోతి వచ్చి నా ఎడమ చేతిని గట్టిగా పట్టుకుంది. అప్పుడు నన్ను కాపాడేందుకు ఎవరూ లేరు. మా అన్నయ్య రాయి విసిరి కోతిని తరిమేయడానికి ప్రయత్నించాడు. కానీ కోతి చేతిని వదలడానికి సిద్ధంగా లేదు. చివరికి కోతి నా చేతిని వదిలినప్పుడు, చేతి మాంసం చాలా వరకు ఊడిపోయింది. లోపల ఎముక కూడా కనిపించింది” అని రింకూ సింగ్ చెప్పారు.



### ఒక కేజీ తక్కువ బరువు

ఆ తర్వాత తాను బతుకుతానా లేదా అని అందరూ ఆందోళన చెందారని రింకూ తెలిపారు. ఇటీవల ఎన్‌సీఏలో తన రెండు చేతులకు డెక్సా స్కాన్ చేయగా, రెండు చేతుల బరువు మధ్య ఒక కేజీ తేడా ఉందని తెలిసిందని రింకూ చెప్పారు. అంటే, కోతి కోరిన ఎడమ చేతి బరువు, కుడి చేతి కంటే ఒక కేజీ తక్కువగా ఉంది.

### బరువు తక్కువగా ఉన్న చేతితో ఇబ్బందులు

ఒక చేయి బరువు తక్కువగా ఉండటం వల్ల ఏదైనా ఇబ్బంది ఉంటుందా? అనే ప్రశ్నకు రింకూ సమాధానం చెబుతూ “ఖచ్చితంగా ఉంది. నేను నా కుడి చేతితో ఎంత బరువు ఎత్తగలనో, నా ఎడమ చేతితో అంత బరువు ఎత్తలేను” అని వివరించారు. ఈ సంఘటన తర్వాత కూడా తన ఆటను కొనసాగించడం, ఈ స్థాయికి ఎదగడం నిజంగా అభినందనీయం.

# పృథ్వీ షాకు కోర్టు షాక్..

## సమాధానం ఇవ్వనందుకు రూ.100 జరిమానా!

**క్రికెటర్ పృథ్వీ షా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ సప్నా గిల్ మధ్య వివాదం ఇంకా కొనసాగుతోంది. తాజాగా, ఈ కేసులో పృథ్వీ షాకు ముంబై సెషన్స్ కోర్టు రూ.100 జరిమానా విధించింది. సప్నా గిల్ దాఖలు చేసిన పిటిషన్‌పై పృథ్వీ షా తన సమాధానం సమర్పించడంలో విఫలం కావడమే దీనికి కారణం. పోలీసుల నివేదిక ప్రకారం.. ముంబైలోని అంధేరి పబ్‌లో 2023 ఫిబ్రవరి 15న జరిగిన గొడవకు సంబంధించిన కేసు ఇది. ఈ కేసులో పృథ్వీ షాపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ సప్నా గిల్ దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించాలని కోర్టు గతంలో అనేక సార్లు పృథ్వీ షాకు సూచించింది. చివరి విచారణలో కూడా కోర్టు హెచ్చరించినప్పటికీ, పృథ్వీ షా మంగళవారం నాటి విచారణకు తన సమాధానాన్ని సమర్పించలేదు. దీంతో మరోసారి రూ.100 జరిమానాతో అవకాశం ఇస్తున్నాము అని న్యాయమూర్తి తెలిపారు. ఈ కేసు తదుపరి విచారణను డిసెంబర్ 16కు వాయిదా వేశారు.**

### సప్నా గిల్ ఆరోపణలు

పోలీసుల నివేదిక ప్రకారం.. 2023 ఫిబ్రవరి 15న రాత్రి 1 గంట సమయంలో అంధేరి పబ్‌లో సప్నా గిల్ స్నేహితుడు శోబిత్ ఠాకూర్ పృథ్వీ షాతో సెల్ఫీలు అడిగాడు. పృథ్వీ షా నిరాకరించడంతో గొడవ మొదలైంది. పృథ్వీ షా తన స్నేహితుడు ఆశిష్ సురేంద్ర యాదవ్‌తో కలిసి వెళ్తుండగా, ఠాకూర్‌పై బేస్‌బాల్ బ్యాట్‌తో దాడి జరిగింది. పృథ్వీ షా మాత్రం తప్పించుకున్నాడు. ఆ తర్వాత శోబిత్ ఠాకూర్, సప్నా గిల్‌తో సహా ఆరుగురు వ్యక్తులు యాదవ్ వెంటపడి రూ. 50,000 డిమాండ్ చేశారని పోలీసులు తెలిపారు. ఈ ఘటన తర్వాత పోలీసులు సప్నా గిల్ తో పాటు ఆరుగురిపై కేసు నమోదు చేసి, ఫిబ్రవరి 17న ఆమెను అదుపులోకి తీసుకున్నారు. సప్నా గిల్ మూడు రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలయ్యారు.



అయితే, ఈ సంఘటనపై సప్నా గిల్ వెర్షన్ మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంది. ఆమె ఆరోపణల ప్రకారం.. షా, యాదవ్ తమ వీఐపీ టేబుల్‌లో కూర్చోమని ఆమెను, ఠాకూర్‌ను ఆహ్వానించారు. ఠాకూర్ సెల్ఫీలు అడిగినప్పుడు, షా, యాదవ్ అతనిపై దాడి చేశారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ గొడవలో తాను జోక్యం చేసుకునేందుకు ప్రయత్నించినప్పుడు, పృథ్వీ షా తనను వేధించాడని, లైంగికంగా దాడి చేశాడని సప్నా గిల్ ఆరోపించారు. ఈ ఆరోపణలపై సప్నా గిల్ పృథ్వీ షాపై కౌంటర్ ఫిర్యాదు కూడా దాఖలు చేశారు.

### కొనసాగుతున్న కేసు

సప్నా గిల్ ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు మెజిస్ట్రేట్ కోర్టు మొదట నిరాకరించింది.. బదులుగా ఈ విషయంపై పోలీసు విచారణకు ఆదేశించింది. ఈ నిర్ణయంతో సంతృప్తి చెందని సప్నా గిల్ 2024 ఏప్రిల్‌లో సెషన్స్ కోర్టును ఆశ్రయించి, క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. షా ఇప్పుడు రూ. 100 జరిమానా చెల్లించి, డిసెంబర్ 16న జరిగే తదుపరి విచారణకు ముందు తన సమాధానాన్ని సమర్పించాల్సి ఉంది.

# అతని దూకుడే కొంపముంచిందా..

## ఆసియా కప్ నుండి అయ్యర్ ఔట్ ?

### మాజీ స్పిన్నర్ సంచలన వ్యాఖ్యలు!

ఆసియా కప్‌కు టీమిండియాను సెలక్ట్ చేసిన తర్వాత దాంట్లో శ్రేయస్ అయ్యర్ లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. చివరిసారిగా 2023 నవంబర్‌లో టీ20 ఫార్మాట్‌లో ఆడిన అయ్యర్, ఆ తర్వాత తన అద్భుతమైన నాయకత్వ లక్షణాలతో, బ్యాటింగ్‌లో నిలకడైన ప్రదర్శనతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. 30 ఏళ్ల శ్రేయాస్ అయ్యర్ 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు మూడవ ఐపీఎల్ ట్రోఫీని అందించాడు. అంతేకాకుండా, 2024–25 దేశీయ సీజన్‌లో ముంబైని సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ విజేతగా నిలిపాడు. 2025లో జరిగిన ఐపీఎల్‌లో అయ్యర్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. 17 మ్యాచ్‌లలో 175 స్ట్రైక్ రేట్‌తో 604 పరుగులు చేశాడు. అతని అద్భుతమైన బ్యాటింగ్, వ్యూహాత్మక నాయకత్వం పంజాబ్ కింగ్స్‌ను 2014 తర్వాత రెండవసారి ఐపీఎల్ ఫైనల్‌కు చేర్చాయి. అయినా, ఆసియా కప్ జట్టులో అయ్యర్‌కు స్థానం దక్కలేదు. కనీసం రిజర్వ్ ఆటగాళ్ల జాబితాలో కూడా లేకపోవడం చాలామందిని ఆశ్చర్యపరిచింది.




### అయ్యర్ గురించి మణిందర్ సింగ్ వ్యాఖ్యలు

“ఒక ఆటగాడు మైదానంలో దూకుడుగా ఉంటే అది చెడు ప్రవర్తనగా మారనంత వరకు సమస్య కాదు. అతను మిమ్మల్ని చూసిన ప్రతిసారీ పలకరించకపోవచ్చు, కానీ బహుశా అతను ఆటపై దృష్టి పెట్టడం, వివిధ పరిస్థితుల్లో ఎలా ఆడాలని ఆలోచించడంలో నిమగ్నమై ఉండవచ్చు. అది ఒక గొప్ప అథ్లెట్ లక్షణం” అని మణిందర్ అన్నారు. అయ్యర్ నాయకత్వంపై ప్రశంసలు కురిపించిన మణిందర్, 6–7 సంవత్సరాల క్రితమే తానూ అతడు భారత జట్టుకు తర్వాతి కెప్టెన్ కావాలని చెప్పానని గుర్తు చేసుకున్నారు. “ఇప్పుడు వారు అతన్ని సెలక్ట్ చేస్తారని నాకు నమ్మకం లేదు. భారత టీ20ఐ జట్టులో చోటు సంపాదించడానికి అతను ఇంకా ఏమి చేయాలి?.. నేను నమ్మకం కోల్పోయాను. కానీ అతను ఒక అద్భుతమైన ఆటగాడు, మంచి క్రికెటింగ్ మైండ్ ఉంది. అతను మన వైట్‌బాల్ క్రికెట్‌కు కెప్టెన్‌గా ఉండాలి” అని అన్నారు.

### యశస్వి జైస్వాల్ ఎంపిక లేకపోవడంపై ఆశ్చర్యం

భారత ఆసియా కప్ జట్టులో మరో ముఖ్యమైన లోపం యశస్వి జైస్వాల్ లేకపోవడం. టెస్టులు, టీ20ఐలలో ఓపెనర్‌గా అతను ఇప్పటికే తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. జైస్వాల్ ఇప్పటివరకు 22 టీ20ఐ ఇన్నింగ్స్‌లలో 36.15 సగటుతో 723 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2024 టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టులో కూడా జైస్వాల్ సభ్యుడే.

### జైస్వాల్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నారు

“జైస్వాల్ జట్టులో లేకపోవడం నాకు ఆశ్చర్యం కలిగించింది. అతను ఒక గొప్ప ఆటగాడు. అతను ఆటలో ఎంత పరిణతి సాధించాడో, ఎంత కష్టపడ్డాడో నేను చూశాను. అతను టీ20, వన్డే, టెస్టు ఫార్మాట్‌లకు అద్భుతంగా అడ్జస్ట్ చేసుకుంటాడు. అలాంటి ఆటగాడి నుంచి ఆత్మవిశ్వాసాన్ని మనం ఎందుకు తీసేస్తున్నాం? ఇలా చేయడం ద్వారా ఒకరి కెరీర్‌ను నాశనం చేయవచ్చు. ఈ ఆటగాళ్లు మానసికంగా దృఢంగా ఉంటారు, కానీ ఇదే పరిస్థితిలో మరొకరు ఉంటే ఆత్మవిశ్వాసం కోల్పోవచ్చు” అని మణిందర్ అన్నారు.

### శుభ్‌మన్ గిల్ టెస్టు కెప్టెన్సీపై అభిప్రాయాలు

రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత టెస్టు ఫార్మాట్‌లో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన శుభ్‌మన్ గిల్ గురించి కూడా మణిందర్ సింగ్ మాట్లాడారు. గిల్ తన తొలి టెస్టు సిరీస్‌లో కెప్టెన్‌గా పది ఇన్నింగ్స్‌లలో 75.4 సగటుతో 754 పరుగులు చేసి, నాలుగు సెంచరీలు సాధించాడు.

అయితే, ఐదు టెస్టుల సిరీస్‌లో రెండు జట్ల మధ్య తీవ్ర పోటీ జరగడంతో గిల్ నాయకత్వం పలుసార్లు పరీక్షకు గురైంది. “నిజాయితీగా చెప్పాలంటే, నేను కొద్దిగా నిరాశ చెందాను. అతని నుంచి నేను మరింత దూకుడు ఆశించాను. మొదటి టెస్టులో ఇంగ్లాండ్ 371 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేటప్పుడు, అతను అంత యాక్టీవ్ గా లేడు. అతను పరిస్థితులను కంట్రోల్ చేయడానికి ప్రయత్నించడం లేదు. ఐదవ టెస్టులో అతను కొంచెం స్థిరపడినట్లు కనిపించాడు. అతనికి మంచి క్రికెటింగ్ మైండ్ ఉంది. భవిష్యత్తులో కెప్టెన్‌గా రాణించే కెపాసిటీ ఉంది. కానీ, అతను ఇతరుల చేత కంట్రోల్ కాకుండా, తనను తాను కంట్రోల్ లో ఉంచుకోవాలి” అని చెప్పుకొచ్చారు.

# ఆసియా కప్ అట్టర్ ప్లాప్..

## ఇది టీ20 ప్రపంచకప్‌కు కర్టెన్ రైజర్ కూడా కాదు..

### స్టార్ ప్లేయర్ సెన్సేషనల్ కామెంట్స్

**ఆసియా కప్ 2025లో పోటీతత్వం లోపించిందని భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. యూఏఈతో భారత్ ఆడాల్సిన మ్యాచ్‌కి ముందు తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన అశ్విన్.. ఈ టోర్నమెంట్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 2026 టీ20 ప్రపంచకప్‌కు ఆసియా కప్ సరైన సన్నాహకం కాదని అశ్విన్ అభిప్రాయపడ్డారు. ఈ టోర్నమెంట్ లెవల్ పెంచడానికి అశ్విన్ ఇచ్చిన సూచనలు, ఆయన చేసిన విమర్శలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.**




ఆసియా కప్ లెవల్ చాలా దిగజారిపోయిందని 2026 ఫిబ్రవరి, మార్చి నెలల్లో భారతదేశంలో జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు ఇది సరైన సన్నాహకం కాదని అభిప్రాయపడ్డారు. ఈ టోర్నమెంట్ క్వాలిటీని మెరుగుపరచడానికి ఇందులో భారత జూనియర్ జట్లను (ఇండియా ‘ఏ’) లేదా ఆఫ్రికా దేశాల జట్లను చేర్చాలని అశ్విన్ సూచించారు. “టోర్నమెంట్‌ను మరింత పోటీతత్వంగా మార్చడానికి, సౌతాఫ్రికా వంటి దేశాన్ని చేర్చి దీన్ని ఆఫ్రో–ఆసియా కప్?గా మార్చవచ్చు. లేకపోతే, కనీసం ఇండియా ‘ఏ’ జట్టునైనా చేర్చాలి, అప్పుడే కాస్త పోటీ ఉంటుంది. బంగ్లాదేశ్ గురించి మనం మాట్లాడనేలేదు. ఎందుకంటే వారితో మాట్లాడటానికి ఏమీ లేదు. ఈ జట్లు అసలు భారత్‌తో ఎలా పోటీ పడతాయి?” అని ఆర్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో ప్రశ్నించారు.

ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9న ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్ మధ్య జరిగిన మ్యాచ్‌తో ప్రారంభమైంది. అయితే, హాంకాంగ్ జట్టు ఆఫ్ఘనిస్తాన్ జట్టుకు ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో వారు 100 పరుగులు కూడా చేయలేకపోయారు. 189 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక, హాంకాంగ్ జట్టు 20 ఓవర్లలో 94 పరుగులకు 9 వికెట్లు కోల్పోయి సరిగ్గా అదే మార్జిన్‌తో మ్యాచ్‌ను ఓడిపోయింది. ఆఫ్ఘనిస్తాన్ ఆటగాడు అజ్మతుల్లా ఒమర్‌జాయ్ ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీతో పాటు బంతితో 1/4 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు.

ఆఫ్ఘనిస్తాన్ అద్భుతమైన ప్రదర్శన చేసినప్పటికీ, రషీద్ ఖాన్ నేతృత్వంలోని జట్టు కూడా భారత్‌కు ఏమాత్రం సరిపోదని అశ్విన్ అభిప్రాయపడ్డారు. “ఇది 2026 టీ20 ప్రపంచకప్‌కు ఒక కర్టెన్ రైజర్ కూడా కాదు, కేవలం కర్టెన్ మాత్రమే. ఈ టోర్నమెంట్ పెద్దగా కొలమానం కాదు. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్ల నుంచి ముప్పు ఉన్నప్పటికీ, భారత్ బాగా బ్యాటింగ్ చేసి 170ం పరుగులు చేస్తే, ఆఫ్ఘనిస్తాన్ దానిని ఎలా ఛేదించలేదు” అని అశ్విన్ అన్నారు.

“భారత్‌ను ఓడించాలంటే వారిని ఎలాగైనా 155 పరుగులకు కట్టడి చేసి ఆ తర్వాత లక్ష్యాన్ని ఛేదించాలి. సాధారణంగా టీ20 మ్యాచ్‌లు ఉత్కంఠగా ఉంటాయి, కానీ ఈ ఆసియా కప్‌లో భారత్ వాటిని కూడా వన్ సైడ్ మార్చే అవకాశం ఉంది” అని భారత మాజీ స్పిన్నర్ అన్నారు.



# నయనతారకు నోటీసులు పంపిన మద్రాస్ హైకోర్టు

### నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీతో చిక్కుల్లో నయనతార
### అనుమతి లేకుండా సినిమా క్లిప్స్ వాడకంపై వివాదం
### 'చంద్రముఖి', 'నాన్ రౌడీ ధాన్' చిత్రాల నిర్మాతల ఫిర్యాదు

ప్రముఖ సినీ నటి, లేడీ సూపర్‌స్టార్‌గా పేరు పొందిన నయనతార న్యాయపరమైన చిక్కుల్లో పడ్డారు. ఆమె జీవితం ఆధారంగా ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన 'నయనతార: బియాండ్ ది ఫెయిరీటేల్' అనే డాక్యుమెంటరీ తాజా వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. ఈ డాక్యుమెంటరీలో తమ సినిమాలకు చెందిన క్లిప్పులను అనుమతి లేకుండా ఉపయోగించుకున్నారని ఇద్దరు నిర్మాతలు కోర్టును ఆశ్రయించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే, ఈ డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సినిమాకు సంబంధించిన కొన్ని క్లిప్పులను, 'నాన్ రౌడీ ధాన్' చిత్రానికి చెందిన తెర వెనుక ఫుటేజీని తమ అనుమతి లేకుండా ఉపయోగించుకున్నారని ఆయా చిత్రాల నిర్మాతలు ఆరోపిస్తున్నారు. ఇది కాపీరైట్ నిబంధనలను ఉల్లంఘించడమేనని వారు పేర్కొన్నారు. దీంతో 'చంద్రముఖి' నిర్మాత ఏపీ ఇంటర్నేషనల్, 'నాన్ రౌడీ ధాన్' నిర్మాత అయిన నటుడు ధనుష్‌కు చెందిన నిర్మాణ సంస్థ కలిసి మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. బుధవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, నయనతారతో పాటు ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌కు కూడా నోటీసులు జారీ చేసింది. ఈ వివాదంపై అక్టోబర్ 6వ తేదీలోగా తమ వివరణ సమర్పించాలని ఆదేశించింది. న్యాయస్థానం ఆదేశాలతో ఈ వ్యవహారం కోలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ నోటీసులపై నయనతార, నెట్‌ఫ్లిక్స్ ఏ విధంగా స్పందిస్తాయో వేచి చూడాలి.




# 27న 'సేవ్ స్మాల్ సినిమా' సైక్లథాన్

సినెటేరియా ఫౌండేషన్, హైదరాబాద్ సైక్లింగ్ క్లబ్‌లు సంయుక్తంగా సేవ్ స్మాల్ (స్మాల్ బడ్జెట్) సినిమా–మెగా ఫ్రెండ్‌షిఫ్ సైక్లథాన్ కార్యక్రమాన్ని ఈనెల 27న నిర్వహించనున్నట్లుగా ఆయా సంస్థల ప్రతినిధులు తెలిపారు. హైదరాబాద్‌లోని ఫిలిం చాంబర్ నుంచి కె.బి.ఆర్ పార్క్ వరకూ ఈ ర్యాలీ జరగనుంది. సినిమా నిర్మాతలు, దర్శకులు, టెక్నీషియన్లు, నటీ నటులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. చిన్న సినిమా నిర్మాతలు, సినిమా నిర్మాణం, పబ్లిసిటీ, విడుదల, సినిమాల వాణిజ్యం రంగాల్లో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఈ కార్య క్రమాన్ని ఏర్పాటుచేసినట్లుగా వివరించారు. ఆసక్తి కలవారు తమ పేర్లు నమోదు చేసుకోవాలనీ, ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. పాల్గొన్న వారికి టీ–షర్ట్, క్యాప్, పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేస్తామని వివరించారు. మరిన్ని వివరాలకోసం ఫోన్ : 0 87122 17555 సంప్రదించాలని కోరారు.

# ముంబైలో బాలకృష్ణ సందడి

సినీ నటుడు, హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ ముంబైలో సందడి చేశారు. అక్కడి ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ స్కూల్‌ను సందర్శించి, విద్యార్థులకు స్ఫూర్తిని అందించారు. గత 77 సంవత్సరాలుగా తెలుగు సమాజానికి విద్యా సేవలు అందిస్తున్న ఈ సంస్థ, తన గొప్ప చరిత్రతో విద్యా రంగంలో విశిష్ట స్థానాన్ని కలిగి ఉంది. నర్సరీ నుండి 12వ తరగతి వరకు విద్యను అందిస్తున్న ఈ పాఠశాలలో సుమారు 4,000 మంది విద్యార్థులు చదువుతున్నారు. 150 మంది అధ్యాపకులు, సిబ్బంది వీరికి నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారు. బాలకృష్ణ సందర్శనతో విద్యార్థులు ఉత్సాహంతో ఆయనతో సంభాషించారు. బాలకష్ణకు పాఠశాల అధ్యక్షుడు రామ్మోహన్ బండ్లమూడి, జనరల్ సెక్రటరీ కృష్ణప్రసాద్ ఘన స్వాగతం పలికారు.



# 'అర్జున్ చక్రవర్తి'కి 4 అంతర్జాతీయ అవార్డులు

## కెమెరామెన్ జగదీష్ చీకటి



'అర్జున్ చక్రవర్తి' చిత్రంలో నేను కెమెరామెన్‌గా చేసిన కృషికి గాను అంతర్జాతీయస్థాయిలో నాలుగు అవార్డులు వచ్చాయి. జెఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో చదువుతున్న రోజుల్లోనే ఫొటోగ్రఫీలో ఎన్నో అవార్డులు సాధించా. నాకు డ్రాయింగ్, ఫొటోగ్రఫీ అంటే చాలా ఇష్టం. ఫొటోగ్రఫీలో మాస్టర్స్‌చేశా. ఆ తర్వాత దూరదర్శన్‌లోనూ పని చేశా. స్టిల్ ఫొటోగ్రఫీలోనూ అవార్డులొచ్చాయి. 100కుపైగా షార్ట్ ఫిల్మ్స్, డాక్యుమెంటరీ ఫిల్మ్స్, ఎన్నో కమర్షియల్ యాడ్స్, ఎన్నో ప్రాజెక్టులను చేశా. అలా చేస్తున్న సమయంలోనే 'జత కలిసే' మూవీకి అవకాశం వచ్చింది. అక్కడ కొత్త వాళ్లందరం కలిసి ఆ మూవీని చేశాం. ఆ సమయంలోనే 'నాయకి', ఆర్జీవీ ప్రొడక్షన్స్ నుంచి 'భైరవ గీత' ఇలా చాలా ప్రాజెక్ట్‌లు వచ్చాయి. సినిమాల్లోకి వెళ్తానని చెప్పగానే మొదట్లో కుటుంబ సభ్యులు ఒప్పుకున్నారు. నాన్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌లో ఉద్యోగి. ఎప్పుడూ బాగా సహకరించేవారు. నచ్చిన పని ఏదైనా సరే చేయి. నూరుశాతం ఎఫర్ట్ పెట్టు అని భుజం తట్టేవారు. 'అర్జున్ చక్రవర్తి' సినిమాను హాలీవుడ్ స్థాయి ప్రమాణాలతో తీశాం. నేచురల్ లైటింగ్‌లోనే షుటింగ్ చేశాం. కాశ్మీర్‌లో షుటింగ్ సమయంలో కొన్ని ఇబ్బందులు పడ్డాం. 'భైరవ గీత' మూవీని చూసిన దర్శకుడు విక్రాంత్ రుద్ర ఈ మూవీకి నన్ను సంప్రదించారు. వరల్డ్ క్లాస్ స్టాండర్డ్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించాలని అనుకున్నాం. అందులో భాగంగానే రకరకాల వేరియేషన్స్‌తో మూవీని తీశాం. పాత్ర తీరు, ప్రయాణానికి తగ్గట్టుగా కలర్ వేరియేషన్స్ చూపించా. మూడు రకాల కెమెరాలతో షుట్ చేశాం. విజన్ డిఫరెన్స్ ఉండాలని ఎన్ మోర్ఫిక్, స్పెరికల్ లెన్స్‌లను వాడాం. క్యాస్టూమ్స్, ఆర్ట్ డిపార్ట్మెంట్ ఇలా ప్రతీ విషయంలోనూ ఎంతో జాగ్రత్త తీసుకున్నాం. డైరెక్టర్ విక్రాంత్ రుద్ర మంచి నిపుణత, టాలెంట్‌ను చూపించారు. కోలీవుడ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఇండియా, కేరవ్యాన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, మోకో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, ది బుద్ధా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డులు వచ్చాయి' అని సినిమాటోగ్రాఫర్ జగదీష్ చీకటి అన్నారు. 'అర్జున్ చక్రవర్తి' సినిమా విజయవంతంగా ప్రదర్శితమవు తుండటంతోపాటుగా అంతర్జాతీయ స్థాయిలో నాలుగు అవార్డులను సైతం గెల్చుకుంది. ఈ సినిమాకు పనిచేసిన కెమెరామెన్ జగదీష్ చీకటి పనితీరును అందరూ అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన పై విధంగా స్పందించారు.

# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన అభిషేక్ బచ్చన్



న్యూఢిల్లీ : బాలీవుడ్ సినీనటుడు అభిషేక్ బచ్చన్ బుధవారం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పబ్లిసిటీ, పర్సనాలిటీ హక్కులకు రక్షణ కల్పించాలని న్యాయస్థానంలో పిటిషన్ వేశారు. కొన్ని వెబ్ సైట్‌లు తన అనుమతి లేకుండా ఫొటోలు, వీడియోలు వాడుకుంటున్నాయని, వాటిని ఉపయోగించుకోవడానికి కూడా వీలులేకుండా ఆదేశాలివ్వాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. కొందరు వ్యక్తులు ఏఐ తో అభిషేక్ ఫొటోలు క్రియేట్ చేసి అశ్లీల కంటెంట్‌కు ఉపయోగించుకుంటున్నట్లు నటుడి తరఫు న్యాయవాది ప్రవీణ్ కోర్టుకు తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలు కోర్టుకు సమర్పించినట్లు చెప్పారు. ఇక సోషల్ మీడియాలో వైరలవుతోన్న ఏఐ ఫొటోలు, వీడియోలు సెలబ్రిటీలకు తలనొప్పిగా మారాయి. తాజాగా ఇదే విషయంపై అభిషేక్ భార్య సినీనటి ఐశ్వర్యారాయ్ కూడా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి విదితమే. అనుమతి లేకుండా తన ఫొటోలను, పేరును ఉపయోగించుకోవడానికి వీలులేకుండా ఆదేశాలివ్వాలని ఆమె కోర్టును కోరారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. సంస్థలు, వ్యక్తులు ఐశ్వర్య పేరు, ఫొటోలు ఉపయోగించకుండా తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపింది.




# వచ్చే దసరాకు 'వాయుపుత్ర'

మన ఇతిహాసాలలో వాయుపుత్రుడు హనుమంతుడు ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నారు. సప్త చిరంజీవులలో ఒకరైన హనుమంతుడు.. తన బలం, భక్తితో కాలాన్ని అధిగమించిన శాశ్వత యోధుడు. అలాంటి గొప్ప యోధుడి కథతో 'వాయుపుత్ర' చిత్రం రూపొందుతోంది. ఇది పర్వతాలను కదిలించిన భక్తి కథ కూడా. ఇది తరాలను తీర్చిదిద్దిన మరియు ప్రేరేపించిన హనుమంతుడి అచంచల విశ్వాసాన్ని సంగ్రహిస్తుంది. చందూ మొండేటి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న ఈ చిత్రం.. చరిత్ర, భక్తి, ఆధునిక దృశ్యాల యొక్క ఉత్కంఠభరితమైన కలయికను హామీ ఇస్తుంది. భారీస్థాయిలో 3D యానిమేషన్ చిత్రంగా రూపుదిద్దుకుంటున్న 'వాయుపుత్ర', హనుమంతుని కాలాతీత కథను గొప్ప దృశ్యకావ్యంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది. 2026 దసరాకు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం మరియు కన్నడ భాషలలో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో అడుగుపెట్టనుంది. ఈ చిత్ర ప్రకటన సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. హనుమంతుడు కొండపై నిలబడి, దహనమవుతున్న లంకను చూస్తున్న శక్తివంతమైన పోస్టర్.. ఈ సినిమా అందించాలనుకుంటున్న ఇతిహాస స్థాయి మరియు ఆధ్యాత్మిక లోతును సంపూర్ణంగా సంగ్రహిస్తుంది. ఇది కేవలం సినిమా కాదు, థియేటర్లను దేవాలయాలుగా మార్చే పవిత్ర దృశ్యం. మునుపెన్నడూ లేని విధంగా భక్తి పారవశ్యంలో ముంచేయడానికి ప్రేక్షకులను ఆహ్వానిస్తోంది. 'వాయుపుత్ర' ఒక సినిమాటిక్ మైలురాయిగా మరియు విశ్వాసం, శౌర్యం, విధి యొక్క వేడుకగా మారనుంది. కథకుడిగా చందూ మొండేటి దార్శనికత, నిర్మాతగా నాగవంశీ నైపుణ్యంతో 'వాయుపుత్ర' భారతీయ సినిమాని పునర్నిర్వచించటానికి సిద్ధంగా ఉంది. హృదయపూర్వక కథనాన్ని అద్భుతమైన 3%ణ% యానిమేషన్ విజువల్స్‌తో మిళితం చేసి, మన అత్యంత గౌరవనీయమైన సాంస్కృతిక చిహ్నాలలో ఒకటైన ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్లనుంది. 'వాయుపుత్ర' చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.





# తండ్రి అయిన వరుణ్ తేజ్ ..

## పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన లావణ్య త్రిపాఠి

హైదరాబాద్ : సినీనటుడు వరుణ్ తేజ్ తండ్రి అయ్యారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో లావణ్య త్రిపాఠి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు చిరంజీవి కూడా 'మన శంకరవరప్రసాద్‌గారు' సెట్స్ నుంచి నేరుగా ఆసుపత్రికి వెళ్లి వరుణ్, లావణ్యలకు శు భాకాంక్షలు తెలిపారు. తాము తల్లిదండ్రులం కానున్నట్లు వరుణ్ తేజ్ మే నెలలో సోషల్ మీడియా వేదికగా తెలిపారు. 'జీవితంలో అత్యంత అందమైన పాత్ర పోషించనున్నాను. కమింగ్ సూన్' అనే క్యాప్షన్‌తో శుభవార్తను పంచుకున్నారు. తాజాగా వీరికి బాబు పుట్టడంతో మెగా ఇంట్లో సందడి వాతావరణం నెలకొంది. సెలబ్రిటీలు ఈ జంటకు విషెస్ చెబుతున్నారు. లావణ్య త్రిపాఠిని వరుణ్ తేజ్ ప్రేమ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. 2017లో 'మిస్టర్' సినిమా కోసం వరుణ్ – లావణ్య తొలిసారి కలిసి నటించారు. అప్పుడే ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు. 2023 నవంబర్ 1న ఇటలీలోని టస్కానీ వేదికగా వీరిద్దరూ వివాహం చేసుకున్నారు.



TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339